Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 247 విశాఖపట్నం, 17 జూలై 2024 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## శ్రీ కృష్ణ అవతారంలో భక్తులకు కనువిందు చేసిన జగన్నాథుడు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ దక్షిణ నియోజక వర్గం పరిధి 35 వార్డు టర్నర్ సత్రం లో జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ జగన్నాథ స్వామి వారి రథయాత్ర మహోత్సవాలలో భాగంగా మంగళవారం నాడు జగన్నాథ స్వామి శ్రీ కృష్ణ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామికి నాద స్వరం, నిత్య పూజ, లలిత సహస్ర నామార్చన, మేలు కొలుపు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ , సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఫెస్టివల్ ఆఫీసర్ కే.శిరీష పర్యవేక్షణలో జగన్నాధ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి.రాజగోపాల రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాట్లు చేశారు. ఇక బుధవారం నాడు స్వామి వారు శేష పాన్పు అవతారంలో దర్శనమిస్తారు.

## ఉచిత ఇసుక విధానంలో మంత్రులు, ఎమ్మెల్యేలు జోక్యం చేసుకోవద్దు



అమరావతి: ఉచిత ఇసుక విధానంలో మంత్రులు, ఎమ్మెల్యేలు జోక్యం చేసుకుని చెడ్డపేరు తెచ్చుకోవద్దని సీఎం చంద్రబాబు సూచించారు. కేబినెట్ భేటీ ముగిశాక రాజకీయ అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. "అక్టోబరు తర్వాత ఇసుక రీచులన్నీ అందుబాటులోకి వస్తాయి. బోట్ సొసైటీలకు కూడా అనుమతి ఇస్తున్నాం. డంప్ యార్డుల్లో 43 లక్షల టన్నుల ఇసుక ఉంది. వచ్చే 3 నెలల్లో కోటి టన్నుల ఇసుక అవసరం. నదుల్లో పూడిక, బోట్ సొసైటీల ద్వారా 80లక్షల టన్నుల ఇసుక వస్తుంది. కొత్త మంత్రులు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలి. లోటు బడ్జెట్ ఉందని గ్రహించి మంత్రులు పనిచేయాలి. శాఖల సంబంధిత అంశాలపై ప్రతి నెలా సమీక్ష చేయాలి. మంత్రులు తమ శాఖల పరిస్థితిని ప్రజలకు వివరించాలి. వివాదాలు లేకుండా ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకోవాలి. రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఢిల్లీ వెళుతున్నాం. ఈనెల 22 నుంచి ఐదు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు ఉంటాయి. పంటలబీమా పథకం అమలుకు ముగ్గురు మంత్రులతో కమిటీ వేస్తున్నాం. గత ప్రభుత్వం ప్రీమియం కట్టకుండా రైతులను మోసం చేసింది" అని చంద్రబాబు వివరించారు. కాకినాడలో ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి బియ్యం అక్రమాలపై మంత్రివర్గంలో చర్చ జరిగినట్టు సమాచారం. తండ్రి పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్, కొడుకు ఎమ్మెల్యే, ఇంకో కుమారుడు రైస్ (మిగతా 2లో)

## బంగాళాఖాతంలో వరుసగా అల్పపీడనాలు..
### రాబోయే 5 రోజుల్లో భారీ వర్షసూచన



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. రెండు రోజులుగా ముసురు వాతావరణం కొనసాగుతోంది. సోమవారం కృష్ణా, అనకాపల్లి, నంద్యాల, విజయనగరం, కర్నూలు, ఎన్టీఆర్, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, విశాఖపట్నం తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. అత్యధికంగా కృష్ణా జిల్లా కృత్తివెన్నులో 65.75 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. విజయవాడలో రోజంతా వర్షం కురవడంతో రహదారులపై వరదనీరు నిలిచింది. పలు కాలనీలు జలమయమయ్యాయి. ఈ నెల 19న పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశముంది. దీని ప్రభావంతో రాబోయే ఐదు రోజుల్లో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా తేలికపాటి నుంచి ఓ మోస్తరు, బుధవారం కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశముందని తెలిపింది. గురు, శుక్రవారాల్లో కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. సముద్రం అలజడిగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేసింది.

## ప్రాణ నష్టం లేని విధంగా పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రాణ నష్టం లేని విధంగా పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలని, అన్ని చోట్లా ఆటోమెటిక్ అలారం మెకానిజం ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను, కంపెనీల యాజమాన్యాలను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. రెండు కిలోమీటర్ల పరిధి వరకు ప్రమాద జోన్ గా గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయా పరిశ్రమల్లో పని చేసే సిబ్బందిని, చుట్టు పక్కల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని చెప్పారు. కలెక్టరేట్ మీటింగ్ హాలులో మంగళవారం ఉదయం వివిధ విభాగాల అధికారులతో జిల్లా క్రైసిస్ మేనేజ్మెంట్ గ్రూప్ మీటింగ్ నిర్వహించారు. పరిశ్రమల్లో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలపై పలు మార్గదర్శకాలు జారీ చేశారు. తరచూ మాక్ డ్రిల్స్ నిర్వహించాలని, ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. అక్కడ పని చేసే సిబ్బందికి ప్రమాదాల నుంచి తప్పించుకోవటం ఎలా అనే అంశంపై శిక్షణ ఇప్పించాలని చెప్పారు. ఆయా కంపెనీల్లో పని చేసే సిబ్బందికి, కార్మికులకు తప్పనిసరిగా భీమా పాలసీ చేయించాలని ఆదేశించారు.

ఆరోగ్యకర వాతావరణంలో కార్మికులు పని చేసుకునేలా వసతులు కల్పించాలని, పర్యావరణ హిత విధానాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కంపెనీ యాజమాన్యాలకు కలెక్టర్ సూచించారు. కార్మికులు, ప్రజల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అన్ని చోట్లా ఎమెర్జెన్సీ రెస్పాన్స్ టీంలను నిత్యం అందు బాటులో ఉంచాలని, ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా వ్యవరించాలో తగిన శిక్షణ అందించాలని సూచించారు. కార్మికులు, ప్రజల ప్రాణాల విషయంలో ఎవరూ ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించడానికి వీలు లేదని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ క్రమంలో ఆయా కంపెనీలు చేపడుతున్న భద్రతా ప్రమాణాల గురించి ఒక్కొక్కరు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

కార్యక్రమంలో ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ఫ్యాక్టరీల చీఫ్ ఇన్స్పెక్టర్ సురేశ్, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం గణపతి, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టుకు మరో ఇద్దరు కొత్త జడ్జిల నియామకం



ఢిల్లీ: దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుకు మరో ఇద్దరు కొత్త న్యాయమూర్తులు నియమితులయ్యారు. జస్టిస్ ఎన్.కోటిశ్వర్ సింగ్, జస్టిస్ ఆర్.మహదేవన్‌లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ వెల్లడించారు. వీరిద్దరి నియామకానికి సంబంధించి గతంలో సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. వీరి నియామకంపై రాష్ట్రపతి తాజాగా వెలువరించిన ఉత్తర్వులతో సుప్రీంకోర్టులో మొత్తం జడ్జిల సంఖ్య 34కు పెరిగింది.

జస్టిస్ ఎన్.కోటీశ్వర్‌సింగ్ మణిపూర్ నుంచి సుర్వోన్నత న్యాయస్థానం జడ్జిగా నియమితులైన తొలి వ్యక్తిగా రికార్డు సృష్టించారు. ప్రస్తుతం ఆయన జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌లలో చీఫ్ జస్టిస్‌గా ఉన్నారు. ప్రస్తుతం మద్రాస్ హైకోర్టు తాత్కాలిక హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా (మిగతా 2లో)

## కాంగ్రెస్ పార్టీ 'బీసీ'ల వ్యతిరేకి.. అమిత్ షా



మహేంద్రగఢ్: ప్రతిపక్ష కాంగ్రెస్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'హస్తం పార్టీ బీసీ వ్యతిరేకి' అని ఆరోపించారు. హరియాణాలోని మహేంద్రగఢ్‌లో నిర్వహించిన ' బ్యాక్‌వర్డ్ క్లాసెస్ సమ్మాన్ సమ్మేళన్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశంతో 1950ల్లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కాకా కలేల్కర్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేసిన ఆయన.. కమిషన్ సిఫార్సులను మాత్రం అమలుచేయలేదని విమర్శించారు.

మరోవైపు " సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల వారిని గుర్తించేందుకు ఏర్పాటు చేసిన మండల్ కమిషన్ సిఫార్సులను 1980లో అప్పటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టారు. 1990లో రాజీవ్ గాంధీ రెండున్నర గంటల పాటు పార్లమెంట్‌లో ప్రసంగించి.. ఓబీసీ రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించారు. కర్ణాటకలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను తొలగించి..మైనార్టీలకు కట్టబెట్టింది. ఒకవేళ హరియాణాలో అధికారంలోకివచ్చినా అదే జరుగుతుంది. " అని అమిత్ షా అన్నారు.

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హరియాణాలో పూర్తిస్థాయి మెజార్టీతో భాజపా ప్రభుత్వం ఏర్పాటవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఏడాది చివర్లో హరియాణాలో ఎన్నికలు జరగనుండగా.. గత పదిహేను రోజుల్లో అమిత్ షా హరియాణాలో పర్యటించడం ఇది రెండోసారి. కార్యక్రమం అనంతరం పార్టీ నేతలతో అమిత్‌షా ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అక్కడి రాజకీయ పరిస్థితులను విశ్లేషించారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై నేతలకు దిశానిర్దేశం చేశారు.

## సిసోడియా బెయిల్ పిటీషన్‌పై సిబిఐ, ఇడికి నోటీసులు



న్యూఢిల్లీ: లిక్కర్ పాలసీ కేసులో ఆప్ నేత మనీష్ సిసోడియా బెయిల్ పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టు ఇడి, సిబిఐకి నోటీసులిచ్చింది. మనీష్ సిసోడియా దాఖలు చేసిన వేర్వేరు బెయిల్ పిటిషన్‌లపై ఇడి, సిబిఐ స్పందన తెలపాల్సిందిగా జస్టిస్ బి.ఆర్. గవై నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం కోరింది. ఈ కేసును జులై 29కి జాబితా చేస్తున్నట్లు ప్రకటించింది. లిక్కర్‌పాలసీ స్కామ్‌కి సంబంధించి సిసోడియా మనీలాండరింగ్, (మిగతా 2లో)

## చిన్న దేశాల్లో కన్నా భారత్ కార్మికుల సంపాదన తక్కువ



న్యూఢిల్లీ: చిన్న దేశాలైన పాకిస్థాన్, నైజీరియాల్లోని కార్మికులతో పోలిస్తే భారత్‌లోని కార్మికులు తక్కువ సంపాదిస్తున్నారని కాంగ్రెస్ ప్రతినిధి పవన్ ఖేరా మంగళవారం ధ్వజమెత్తారు. దీంతో దేశ జనాభాలో గణనీయమైన భాగం తక్కువ జీవన ప్రమాణాలతో జీవిస్తోందని మండిపడ్డారు.

జిడిపి వృద్ధి పరంగా భారత్‌ను మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుస్తానని ప్రధాని తన కల గురించి చెప్తుంటారని, కానీ వాస్తవికత అందుకు భిన్నంగా ఉందని పవన్ ఖేరా స్పష్టం చేశారు. పాకిస్థాన్, నైజీరియాల కంటే తమ కార్మికులకు తక్కువ వేతనం ఇచ్చే దేశాలలో భారత దేశం ఉందని ఎక్స్‌లో తెలిపారు. తక్కువ వేతనం కలిగిన పదిదేశాల జాబితాను కూడా పోస్ట్ చేశారు.

ప్రపంచవ్యాప్తంగా అత్యల్ప వేతనాలు (మిగతా 2లో)

మిహిర నక్షత్రేష్టి (1997-2024)



మాస్టర్ ఎమ్.ఆర్.ఎల్.



మేడమ్ వనజ

మిహిర 27 వార్షికోత్సవం

జూలై 19 2024
సా॥6.00 గం॥లకు

ఆహ్వానం

విశాఖ లైబ్రరీ
బివికె కాలేజి ఎదురుగా
విశాఖపట్నం.

జగద్గురువు దివ్య ఆశీస్సులతో, పరమగురువుల ప్రణాళికలతో, వ్యవస్థాపకుల అడుగుజాడలలో, మిహిర తన ప్రయాణమున 27 వర్షములు ముగించుకొని, 28వ సంవత్సరము లోనికి ప్రవేశించుచున్నది. ఏ విధముగా సూర్యుడు తన తారకవ్యూహమున, సంచరించి ఆ కాంతులను భూమిపై ప్రసరించునో, అదే సూర్యునివెలుగులో చంద్రుడు 27 నక్షత్రముల వెలుగులతో జీవసృష్టి చేయునో, మన మిహిరుడు కూడా 27 సం॥లు గురువులయొక్క బాటలో, సప్తకిరణ వ్యూహమున, తన వ్యవస్థలను, కార్యక్రములను, సేవలను, తరగతులను, పత్రికలను, శీర్షికలను మరియు గ్రంథములను అందిస్తూ, 27 విధములైన సోపానములలో నక్షత్రపదమున ప్రయాణిస్తూ 27 సం॥లుగా, నిర్విరామముగా అంతరిక్ష వ్యూహములను, ఆధ్యాత్మికప్రణాళికలను, శాస్త్రజ్ఞానమును, వైద్యవిజ్ఞానమును, చారిత్రాత్మక రహస్యములను ప్రపంచ విషయములను భవిష్యోత్తర మార్గదర్శకత్వమును అందించుచున్నారు.

ఈ శుభతరుణములో మిహిర 27వ వార్షికోత్సవమును తన విజయయాత్రను ఈ ప్రయాణమును నడిపిస్తూ, పాల్గొని సహకరిస్తున్న, భాగస్తులైన వారందరికి కృతజ్ఞతలు తెలియజేయుచున్నది. ఇందులో ఎందరో కృషిదాగియున్నది. మిహిర సంపాదక వర్గము, కార్యవర్గము, కుటుంబసభ్యులు, ప్రభుత్వ ప్రకటన కర్తలు, సహాయకులు, సభ్యులకు ప్రత్యేక అభివందనములు అర్పించుచున్నది. ఈ ప్రయాణమును సాధ్యముచేసిన పాఠకులకు, మరియు మీ అందరి అభిమానము, ప్రోత్సాహము, ఆదరణవల్లే సాధ్యపడినది. ప్రస్తుత ఆధునిక యుగములో రెండు విధములుగా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రీతిలో మిహిర సేవలను అందిస్తున్నది. ఇటు మాతృభాష, అటు అంతర్జాతీయ భాషలలో పత్రికలను అందించుచున్నది.

ఈ శుభ సమయమున మిహిర వార్షికోత్సవమును జరిపి మీ అందరి ఆశీస్సులను ఆకాంక్షిస్తూ మీరు, మీ కుటుంబసభ్యులు పాల్గొని ఈ అక్షరయజ్ఞమును ముందుకు నడిపించుటకు ఆహ్వానిస్తూ.....

ఇట్లు
మాస్టర్ ఎమ్.ఆర్.ఎల్. రావు గారి అక్షరాల పుత్రిక, అక్షర పుత్రిక

Edited, Printed and Published by : MRL Rao, for Mihira Publications, VSP-16

## (మొదటి పేజీ తరువాయిలు)

### ఉచిత ఇసుక విధానంలో మంత్రులు, ఎమ్మెల్యేలు జోక్యం చేసుకోవద్దు

మిల్లర్ల అసోసియేషన్ ఛైర్మన్. ఈ ముగ్గురూ కలిసి బియ్యం రీ సైక్లింగ్ చేసి కిలో రూ.43కి ఎగుమతి చేశారని ఆక్షేపించారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరగాలని నాదెండ్ల మనోహర్ తెలిపారు. వచ్చే మంత్రివర్గ సమావేశంనాటికి ఏం చేద్దాం అనే దానిపై విధివిధానాలతో రావాలని నిర్ణయించారు.

### సుప్రీంకోర్టుకు మరో ఇద్దరు కొత్త జడ్జిల నియామకం

కొనసాగుతున్న జస్టిస్ మహదేవన్ చెన్నైకి చెందినవారు. మద్రాస్ లా కాలేజీ పూర్వ విద్యార్థి. న్యాయవాదిగా ఆయన 9వేలకు పైగా కేసులకు హాజరయ్యారు. తమిళనాడు ప్రభుత్వం తరఫున, కేంద్ర ప్రభుత్వం తరఫున మద్రాస్ హైకోర్టులో పలు కేసులు వాదించిన ఆయన.. 2013లో మద్రాసు హైకోర్టు న్యాయమూర్తిగా, జస్టిస్‌గా పదోన్నతి పొందారు.

### సిసోడియా బెయిల్ పిటిషన్‌పై సిబిఐ, ఇడికి నోటీసులు

అవినీతి కేసులను ఎదుర్కొంటున్నారు.

లిక్కర్ స్కామ్‌లో అక్రమ పాత్ర ఉందని ఆరోపిస్తూ సిసోడియాను సిబిఐ గతేడాది ఫిబ్రవరి 26న అరెస్ట్ చేసింది. గతేడాది మార్చిలో సిబిఐ ఎఫ్‌ఐఆర్ నమోదు చేసింది. ఈ రిపోర్టులో పేర్కొన్న మనీలాండరింగ్ కేసులో ఇడి సిసోడియాను అదుపులోకి తీసుకుంది.

### చిన్న దేశాల్లో కన్నా భారత్ కార్మికుల సంపాదన తక్కువ

ఉన్న 10 దేశాల జాబితాలో భారత్ అగ్రస్థానంలో ఉందని, కార్మికులు నెలకు సగటున కేవలం 45 డాలర్లు మాత్రమే సంపాదిస్తున్నారని, ఇది దాదాపు రూ.3,500కి సమానమని ఆయన పేర్కొన్నారు.


కనీస వేతనం నైజీరియాలో 76 డాలర్లు, ఉజ్బెకిస్థాన్‌లో 80 డాలర్లు, పాకిస్థాన్‌లో 114 డాలర్లు, ఫిలిప్పైన్స్‌లో 128 డాలర్లు, ఇండోనేషియాలో 130 డాలర్లు, వియత్నాంలో 140 డాలర్లు మరియు ఉక్రెయిన్‌లో 177 డాలర్లుగా ఉంది. చిన్న దేశాల్లో కూడా కనీస వేతనం గణనీయంగా అధికంగానే ఉందని, అర్మేనియా 187 డాలర్లు కాగా, కజకిస్థాన్ 188 డాలర్లుగా ఉన్నట్లు తెలిపారు.

## శిలాఫలకాన్ని తొలగించాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టర్ వి ఎస్ కృష్ణ లైబ్రరీ నందు ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని తక్షణమే తొలగించాలని అందులో ఉన్న తప్పులు లను సవరించాలని అదే రకంగా లైబ్రరీ సదుపాయాన్ని సెల్వ దినాల్లో కూడా విద్యార్థులకు మరియు పరిశోధకులకు అందుబాటులో తీసుకురావాలని లైబ్రరీ మెయిన్ గేటు ఎదుట విద్యార్థులు పరిశోధకులు ధర్నా చేయడం జరిగింది. ఇంతకుముందు లైబ్రరీ సెలవు దినాల్లో కూడా అందుబాటులో ఉండేదని రీడింగ్ రూమ్ ఆదివారం కూడా ఓపెన్ చేయాలని ఈ సందర్భంగా విద్యార్థులు కోరడం జరిగింది అదే రకంగా ఆంధ్ర యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్ నియమించాలని మరియు తక్షణమే వీసీ రిజిస్టర్ లపై న్యాయ విచారణ కమిటీ వేయాలని ఈ సందర్భంగా విద్యార్థులు పరిశోధకులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం సురేష్ మీనన్, నాని డాక్టర్ పట్నాయక్ నరసయ్య రమణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యం పెంపొందింపజేయాలి : డిఈఓ చంద్రకళ



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యం పెంపొండింపజేయాలని జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్ చంద్రకళ ఉపాధ్యాయులకు సూచించారు. భీమిలి మండలం చిప్పాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆమె ఆకస్మికం గా సందర్శించారు. ముందుగా ఆమె తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల అభ్యసన సామార్థ్యాన్ని పరీక్షించారు.అలాగే 10 వతరగతి విద్యార్థుల గణితం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, హిందీ నోట్ పుస్తకాలను తనిఖీ చేసారు.6,7 తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న విద్యా కార్యకలాపాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొన్నారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం ను నాడు నేడు పనులను ఆమె పరశీలించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ నెమ్మదిగా నేర్చుకొంటున్న ( స్లో లెర్నర్స్) విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించడం, అందరి విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యం పెరిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డిఈఓ చంద్రకళ సూచించారు. కార్యక్రమం లో పాఠశాల ప్రధానోధ్యాయురాలు ఎంవిటి రత్నం, ఉపాధ్యాయులు ఎస్ విజయ్ కుమార్, రేఖ అప్పారావు, హేమ సుందరరావు, సుశీల్ కుమార్,త్రివేణి, సత్యవతి, రాజేశ్వరి, అనురాధ, రామస్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ వాకర్స్ క్లబ్ అధ్యక్ష ,కార్యదర్శులకు సత్కారం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వాకర్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ వి మురళీ మోహనరావు , వాకర్ ఇంటర్నేషనల్ సెక్రటరీ ప్రదీప్ కుమార్ జిల్లాలో ఉన్న అన్ని క్లబ్ లను సందర్శిస్తూ వాకర్స్ క్లబ్ అనకాపల్లిని కూడా మంగళవారం సందర్శించారు. శ్రీ వెంకటేశ్వరా నర్సింగ్ హెూమ్ నందు జరిగిన కార్యక్రమంలో ఈ సంవత్సరం డిసెంబర్ 28, 29 ఏలూరు లో జరిగే సమావేశంలో అన్ని క్లబ్ లు పాల్గొనాలని చెప్పడం జరిగింది. అనకాపల్లి నుండి ఆడారి మల్లికార్జున రావు నూతన ఎంజీఎఫ్ గా జాయిన్ అవడం జరిగింది. డిస్ట్రిక్ట్ 101 గవర్నర్ టి రంగారావు , వారి టీం మెంబెర్స్ బలిరెడ్డి సత్యనారాయణ, కాబినెట్ కార్యదర్శి, మందారపు సత్యనారాయణ, కాబినెట్ బులెటిన్ ఎడిటర్, అనకాపల్లి వాకర్స్ క్లబ్ అధ్యక్షులు భీశెట్టి రామకృష్ణ పూర్వపు ఏపిపి డాక్టర్ డిడి నాయుడు, తుమ్మపాల వాకర్స్ క్లబ్ అధ్యక్షులు వై సత్యనారాయణ మహేష్, కార్యదర్శి బాబూరావు కోశాధికారి పాల్గొని ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ను, . 101 గవర్నర్ ను ఘనంగా శాలువాలతో సత్కరించి జ్ఞాపిక లు అందజేశారు.

## 5వ జోన్ లో ఆగస్టు 5న బహిరంగ వేలం నిర్వహణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖ నగర పాలక సంస్థ, జ్ఞానపురం, జోన్-5 పరిధిలో గల కొత్త వార్డు నెం. 40 నుండి 63 వరకు సంబంధించిన ఖాళీగా ఉన్న దుకాణాలు, కళ్యాణ మండపములు, రోడ్డు సైడ్ మార్కెట్ల కు తేది.05-08-2024, ఉదయం 11.00 లకు 5న జోనల్ కార్యాలయము, జ్ఞానపురం నందు దిగువ తెలిపిన వివరాలు వారిగా బహిరంగ వేలము నిర్వహించబడునని జోనల్ కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

వార్డు నెం.60 గుల్లల పాలెం షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం. 8 , 15 , 22 , 24 , 25 , 41 , 46 , 48,52,54,55,56,57 మరియు 58, సంజీవయ్య కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెం.1 2, అశోక్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెం.02, త్రినాథపురం షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెం.01, బాపూజీ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెం.01,02,03,04 మరియు 05 షాప్ లకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు మరియు కళ్యాణ మండపాలు వార్డు నెం 51 (కొత్త వార్డు) లోని మాధవ స్వామి కళ్యాణ మండపం, మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు మరియు మార్కెట్స్ లలో గుల్లలపాలెం దుకాణము రోడ్ పక్కన మార్కెట్స్ హాకర్ మండలం, పల్లివీధి రోడ్ సైడ్ మార్కెట్, జనతా కాలనీ (బుధవారం) వారం మార్కెట్, కంచరపాలెం రోడ్ సైడ్ మార్కెట్, తాటిచెట్లపాలెం రోడ్ సైడ్ మార్కెట్, అక్కయ్యపాలెం రోడ్ సైడ్ మార్కెట్ లకు ఒక సంవత్సరం కాల పరిమితి వరకు వేలం పాట జరుగునని తెలిపారు. కావున ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొన వలసిందిగా కోరడమైనదని తెలిపారు. కావున వేలంపాటలో పాల్గొనేవారు జీవీఎంసీ నిబంధనలకు లోబడి వేలం పాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. ఇతర వివరాలకు జీవీఎంసీ జోన్-5 జ్ఞానాపురం కార్యాలయంలోని పర్య వేక్షకుని సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

## చట్టాలు గురించి తెలుసుకోండి : సీనియర్ సివిల్ జడ్జి




విజయనగరం: చట్టాలు గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఈ రోజు నెల్లిమర్ల మండలం, సీతారామునిపేట గ్రామ సచివాలయం లో జరిగిన న్యాయ అవగాహనా సదస్సులో కె. విజయ కళ్యాణి, సీనియర్ సివిల్ జడ్జి మరియు కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వారు పాల్గొని ప్రసంగించారు. నేడు అందరు చట్టాలను గురించి తెలుసుకొని జీవనం సాగించాలని కోరారు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందించిన సేవలలో ఉచిత న్యాయవాది, సివిల్ మరియు క్రిమినల్ కేసులలో పార్టీల తరపున అవసరమైన న్యాయ వాదిని ఎస్. సి. ఎస్. టి మరియు ఆర్థికంగా వెనుకబడిన ఇతరులకు ఉచిత న్యాయ వాదిని ఇస్తారు., లోక్ అదాలత్ ద్వారా కేసులను స్నేహ పూర్వక వాతావరణంలో ఇరు పార్టీల సమక్షం లో కేసులను పరిష్కరింపబడును అని జడ్జి గారు తెలియజేసారు. ప్రమాదాల నివారణకు రహదారుదారులలో ప్రయాణించి టు వీలర్ డ్రైవర్ మరియు పిలియన్ రైడర్ అనగా వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ను ధరించవలెను లేనిచో జరిమానా మరియు శిక్ష విధించబడునని జడ్జి తెలియజేసారు.. ప్లాపస్ ఛైర్మన్, ప్రాజోపయోగ సేవల కొరకు శాశ్వత లోక్ అదాలత్ ఛైర్మన్ గౌ జి. దుర్గయ్య ఫార్మర్ జిల్లా జడ్జి మాటల్లో శాశ్వత లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిస్కారం మరియు జడ్జిమెంట్ ఇవ్వబడుననిరి మరియు ప్రజో పయోగ సేవలైన, ఎలక్ట్రిసిటీ, బ్యాంకింగ్, మరియు రైల్వే, రోడ్, వాయు రావణాలలో వినియోగ దారులకు జరిగిన నష్ట పరిహారమును కోటి రూపాయలవరకు ప్లాపస్ ద్వారా పొందవచ్చునని చెప్పారు.ఈ కార్య క్రమం లో మండల రెవిన్యూ అధికారి గౌ శ్రీ డీ. ధర్మ రాజు, మండల అభివృద్ధి అధికారి గౌ శ్రీ జి. రామారావు, నెల్లిమర్ల పోలీస్ స్టేషన్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ కె. వి. రమణ మూర్తి, గ్రామ సర్పంచ్ మరియు ఇతర గ్రామ పెద్దలు సచివాలయం కార్యదర్శి, సచివాలయం సిబ్బంది, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది,పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి పిల్లవానిపైన పర్యవేక్షణ ఉండాలి



విజయనగరం: పిల్లల ప్రవర్తన పై తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని రాష్ట్ర బాలల హక్కుల చైర్మన్ కేసలి అప్పా రావు తెలిపారు. సోషల్ మీడియా ప్రభావం వలన ప్రస్తుతం తల్లిదండ్రులతో పిల్లలకు దూరం పెరిగిపోతుందని, పిల్లలు ఏం చేస్తున్నారో కనిపెట్టలేక పోతున్నారని పెర్కొన్నారు. బాలల పట్ల మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధం పై జాయింట్ ఏక్షన్ ప్లాన్ అమలు పై జిల్లా అధికారులతో మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ మత్తు పదార్థాల నిరోధానికి శాఖల వారీగా 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలు తయారు చేసి అమలు చేయాలని, జిల్లా అధికారులు తమ సలహాలు, సూచనలను అందజేస్తే ప్రభుత్వానికి సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు. 3 నెలల తర్వాత వాటి ఫలితాలను మరోసారి చర్చించుకొని అందుకు తగ్గట్టుగా ప్రభుత్వం తో చర్చించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పంచాయతి స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ఈ విషయం పై చర్చ జరగాల్సిన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. గ్రామీణ స్థాయి లో డి.ఆర్.డి ఎ, మెప్మా ఆధ్వర్యం లో జరుగుతున్న డ్వాక్రా సమావేశాలలో మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాల పై ఎజెండా గా చేర్చి చర్చ జరగాలన్నారు. హోర్డింగ్ ల ద్వారా విస్తృత ప్రచారం జరగాలని, మున్సిపల్, పంచాయతి, విద్యా శాఖలు కీలకంగా వ్యవహరించాలని తెలిపారు.

రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు గొండు సీతారాం మాట్లాడుతూ ప్రధానంగా పాఠశాలల్లో డ్రాప్ అవుట్ల వల్లనే అనేక అనర్థాలు జరుగుతున్నాయని చదువు మానేసి స్వేచ్ఛగా తిరుగుతూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని విద్యా శాఖాధికారి డ్రాప్ అవుట్ల ను తగ్గించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు పేరెంట్స్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని, బడికి రాని పిల్లల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వసతి గృహాలలో ఉంటున్న విద్యార్థుల పై కన్నేసి ఉంచాలని, మద్యం, గంజాయి వంటి పదార్థాలను విక్రయించకుండా చుట్టూ ప్రక్కల గట్టి తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా అర్బన్ లో గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలు బెగ్గింగ్ ముసుగులో జరుగుతు న్నాయని, వీరి పట్ల అప్రమతంగా ఉండాలని సూచించారు. పోలీస్, మున్సిపల్ కమిషనర్లు దృష్టి పెట్టాలని అన్నారు.

ఈ సమావేశం లో ఇంచార్జ్ డి.ఆర్.ఓ సుమబాల, బాల సంక్షేమ కమిటి ఛైర్పర్సన్ హిమబిందు, ఐ.సి.డి.ఎస్ పి.డి శాంతకుమారి, డి.ఆర్.డి.ఎ , మెప్మా పి.డి లు కళ్యాణ చక్రవర్తి, సుధాకర రావు, డి.ఎం.హెచ్ ఓ డా.భాస్కర రావు, డి.ఈ.ఓ ప్రేమ కుమార్, పంచాయతి అధికారి శ్రీధర్ రాజ, డిస్ట్రిక్ట్ బి సి వెల్ఫేర్ అధికారి సందీప్, డిస్ట్రిక్ట్ ప్రొబేషన్ అధికారి శరత్ కుమార్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పంచాంగం

బుధవారం 17-07-2024

క్రోధి నామ సంవత్సరము

దక్షిణాయణం, గ్రీష్మరుతువు

ఆషాఢ మాసం

| | |
|---|---|
| తిథి | : శు. ఏకాదశి సా. 05.43 |
| నక్షత్రం | : అనూరాధ రా. 01.25 |
| వర్జ్యం | : లేదు |

## హెల్మెట్ వాడకంపై 18 న 'వన్-కె వాక్'



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ద్విచక్ర వాహనం నడిపే ప్రతి వాహనదారుడు తప్పక హెల్మెట్ ధరించాలని అందుకు సంబంధించి అవగాహన కార్యక్రమం ఈనెల 18 న గురువారం నిర్వహిస్తున్నట్లు శ్రీ ఆలపాటి గిరిధర్ , డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి , విశాఖపట్నం వారు మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. గౌరవనీయమైన ఉన్నత న్యాయస్థానం యొక్క ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే కార్యక్రమం లో భాగంగా విశాఖ జిల్లా మొత్తం MLSCల అధికార పరిధిలో న్యాయ వాదులు, PLVలు, విద్యార్థులు ఆధ్వర్యంలో 18 వ తేదీన గురువారం ఉదయం గం.06.30 ని ల నుండి ఆర్కే బీచ్ కాళీమాత ఆలయం నుండి పోలీస్ మెస్ వరకు ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధారణ పై 'వన్-క్ వాక్' ప్రజా ర్యాలీ జరుగునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, న్యాయవాదులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు హామీ



చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరంలో మంగళవారం ఉదయం రావికమతం మండల గుడ్డిప గ్రామం, సువారు గ్రామం, గదపాలెం గ్రామం నుంచి భారీ సంఖ్యలో మహిళలు చోడవరం ఎమ్మెల్యే కే. ఎస్. ఎన్ ఎస్ రాజుని చోడవరం టీడీపీ పార్టీ ఆఫీసులో కలిశారు అనంతరం ఎమ్మెల్యే దృష్టికి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తీసుకెళ్లడం జరిగింది. రోడ్డు, డ్రైనేజీ, కరెంట్ స్తంభాల , మరియు వాటర్ సమస్యల గురించి అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## పంట సాగు హక్కు పత్రం పై అవగాహన



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో కౌలు రైతుల పంట సాగు హక్కు పత్రం పై మంగళవారం అవగాహన కార్యక్రమం జరిగింది. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో వ్యవసాయ శాఖ మండల అధికారిణి శివ కోమలి మాట్లాడుతూ పంట సాగు హక్కు పత్రం పొందేందుకు భూ యజమాని, కౌలు రైతులు, తమ ఆధార్ కార్డ్, భూమికి సంబంధించిన పాస్ బుక్, యజమాని, కౌలు రైతు ఇద్దరూ సంతకాలు చేసి ధ్రువీకరించిన పత్రాలను గ్రామ రెవెన్యూ అధికారికి గాని గ్రామ సచివాలయం లో అందజేస్తే వాటిని పరశీలించి కౌలు హక్కు కార్డు అందజేయడం జరుగుతుందన్నారు. దీనివల్ల భూ యజమానులకు ఎటువంటి ఇబ్బంది ఉండదని ఆమె స్పష్టం చేసారు. కౌలు రైతులకు ఇచ్చే కార్డుపై వారికి 11 నెలలు హక్కు ఉంటుందని ఆమె అన్నారు. వారికి ప్రభుత్వ పరం గా అన్ని ప్రయోజనాలు ఉంటాయని ఆమె అన్నారు. కార్యక్రమం లో ఉప తహసీల్దార్ శ్రీనుబాబు, గ్రామ రెవెన్యూ అధికారులు( విఆర్ఓ లు ) రైతు సేవా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 18న జోన్ -3 లో తాగునీటికి అంతరాయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జి.వి.యం.సి సీతమ్మధార టి.పి.టి కాలనీ ప్రాంతంలో 400 యం.యం వ్యాసము గల పంపింగ్ మెయిన్ లైన్ మరమ్మత్తులు చేయు నిమిత్తం జులై 18 గురువారం తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు శ్రీనివాస్ ప్రసాద్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జోన్-3 లో గల టి.పి.టి కాలనీ, పి అండ్ టీ కాలనీ, నక్కవానిపాలెం, చైతన్య నగర్, క్రాంతి నగర్, శారద స్కూల్ ఏరియా, రామకృష్ణ నగర్, లలిత నగర్, శంకరమఠం మెయిన్ రోడ్డు, చిన్నూరు, మంగళ వీధి ప్రాంతాలలో తాగునీరుకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

కావున ప్రజలకు త్రాగునీటికి కలుగు అసౌకర్యానికి చింతిస్తూ, మంచినీటి సరఫరా విభాగము, జి.వి.యం.సి. వారికి నగర ప్రజలు సహకరించవలసి నదిగా కమీషనరు వారి తరపున కోరుచున్నాము. అత్యవసరం అయిన ప్రదేశములలో నీటి ట్యాంకర్లు ద్వారా నీటిసరఫరా చేస్తామని తాగునీటి విభాగం కార్యనిర్వహక ఇంజనీరు తెలిపారు.

# విశాఖ సమాచారమ్

బుధవారం 17-07-2024


## స్టీవ్ జాబ్స్

ఏడు వందల కోట్ల డాలర్ల ఆస్తిపరుడు.

56 ఏళ్ల వయసులో క్లోమగ్రంధి కాన్సర్ వ్యాధితో చనిపోయే ముందు చెప్పిన చివరి మాటలు:-

పరుల దృష్టిలో నా జీవితం విజయానికి ఒక చిహ్నం.

కానీ పని తప్ప నాకు సంతోషం గురించి తెలియదు.

నాకు అలవాటైన పని సంపాదన అనే ఒక విషయం మాత్రమే.

రోగంతో లేవలేని స్థితిలో..

నా జీవితాన్ని నెమరు వేసుకుంటే, మరణం ముందర నా సంపాదన, నా పేరు ప్రఖ్యాతులు ఎందుకూ కొరగానివని నాకు తెలిసివచ్చింది.

నీ కారు నడపటానికి ఒక డ్రైవరును పెట్టుకోవచ్చు.

బాగా డబ్బు సంపాదించవచ్చు, కానీ..

నీ రోగాన్ని భరించడానికి ఎవ్వరినీ అద్దెకు తెచ్చుకోలేవు.

ఇహలోక సుఖాలన్నీ పొందవచ్చు, కానీ.. ఒకదాన్ని పోగొట్టుకున్న తర్వాత దానిని ఎప్పటికీ పొందలేవు.. అదే "జీవితం".

అందుకేమంచిగాజీవించు, ఇతరులను సంతోషపెట్టు.

మనం వృద్ధాప్యాన్ని సమీపించినప్పుడు చురుకుగా తయారవుతాం.. అప్పుడు మనకు జ్ఞానోదయం అవుతుంది.

30 డాలర్ల గడియారమైనా,

300 డాలర్ల గడియారమైనా..

ఒకే సమయాన్ని సూచిస్తుంది.

మన జేబులో 30 డాలర్లున్నా,300 డాలర్లున్నా..

అందులో తేడా ఏమీ వుండదు.

ముప్పై వేల డాలర్ల కారైనా, లక్షా యాభైవేల కారైనా.. ప్రయాణించే దూరం, బాట ఒకటే, చివరికి అదే గమ్యం చేరుతాం.

మనం వుండే ఇల్లు మూడొందల గజాలైనా, మూడువేల గజాలైనా నీ ఒంటరితనం నీదే.

నీలోని మనిషికి సంతోషం..

నీ బాహ్యప్రపంచ వస్తువులతో రాదు.

నువ్వు మామూలు క్లాసులో ప్రయాణం చేసినా, ఫస్ట్ క్లాసులో ప్రయాణం చేసినా..

విమానం కూలినప్పుడు దాంతోపాటు నువ్వు కూడా పోతావు.

అందుకే, మాట్లాడటానికి నీకు స్నేహితులు, బంధువులు వుంటే.. అదే నిజమైన సంతోషం.

జీవితంలో ఐదు విషయాలు గుర్తుంచుకోండి:-

1. మీ పిల్లలకు ధనవంతులుగా కంటే సంతోషంగా వుండటం నేర్పండి. దానివల్ల, పెరిగి పెద్దయిన తర్వాత.. వస్తువుల ధర కంటే వాటి విలువ తెలుస్తుంది.

2. ఆహారాన్ని ఔషధంగా వాడండి.. లేకపోతే ఔషధమే ఆహారమౌతుంది.

3. వంద కారణాలు చూపినా, నిన్ను ప్రేమిస్తున్న వాళ్ళు నిన్ను వదిలిపోరు. నీతో వుండటానికి ఇంకొక్క కారణం చూపిస్తారు.

4. మనిషికి, మానవత్వంగల మనిషికి తేడా వుంది.

5. వేగంగా వెళ్లాలంటే.. ఒంటరిగా వెళ్లు. కానీ, దూరం వెళ్లాలంటే.. కలిసి వెళ్లు.

చివరగా, వీటిని గుర్తుంచుకో:-

వెలుతురు, ఆహారం, విశ్రాంతి, వ్యాయామం, స్నేహితులు మరియు నీపైన నీకు విశ్వాసం....!

నీ జీవితంలోని ప్రతి మలుపులో వీటిని గుర్తుంచుకో..!


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

(1) టెండరు ప్రకటన నెం. eT-HQ-WAT-20-2024, తేదీ: 10.07.2024

**పని పేరు:** అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/ఎస్టేట్/వాల్తేరు వారి పరిధిలోని సీనియర్ సెక్షన్ ఇంజనీరు/W/ సౌత్ (వైశాఖి & హిల్ వ్యూ రైల్ కాలనీ) మరియు సీనియర్ సెక్షన్ ఇంజనీరు/W/ ఈస్ట్ (డాల్ఫిన్ నోస్ & సాగర్ వ్యూ రైల్ కాలనీలు) సెక్షన్ నందలి టైపు-IV & V రైల్వే క్వార్టర్స్‌నకు మిసిలేనియస్ రిపేర్లు.

**సుమారు పని విలువ:** ₹ 1,55,88,534.39. బయానా: ₹ 2,28,000/-

(2) టెండరు ప్రకటన నెం. eT-HQ-WAT-21-2024, తేదీ: 10.07.2024

**పని పేరు:** అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/ఎస్టేట్/వాల్తేరు వారి పరిధిలోని సీనియర్ సెక్షన్ ఇంజనీరు/W/HQ సెక్షన్ నందు (1) డివిజనల్ రైల్వే మేనేజర్ ఆఫీసు కాంప్లెక్స్‌లోని స్వర్ణ జయంతి భవన్ మరియు టాయిలెట్స్ రిపేర్లు మరియు డివిజనల్ రైల్వే హాస్పిటల్ (DRH)లో మిసిలేనియస్, మోడిఫికేషన్స్ & రినోవేషన్స్ మరియు (2) డివిజనల్ రైల్వే హాస్పిటల్ వద్ద ఐసోలేషన్ వార్డు నిర్మాణము.

**సుమారు పని విలువ:** ₹ 1,67,45,300.37. బయానా: ₹ 2,33,700/-

పూర్తి చేయు కాలం: 08 (ఎనిమిది) నెలలు (రెండు వ. నెంబర్లుకు).

**టెండరు ముగింపు తేదీ & సమయం:** (రెండు టెండర్లకు) 31.07.2024న 1500 గంటలకు

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-313/P/24-25


## విమాన ఇంజిన్ భాగాలపై 5% ఏకరీతి ×+ు రేటు అమలు :కింజరాపు రామ్మోహన్

**విజయవాడ, (పీఐబీ):** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి, శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్ని విమానాలు మరియు విమాన ఇంజిన్ భాగాలపై 5% ఏకరీతి IGST రేటును అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇది జూలై 15, 2024 నుండి అమలులోకి వస్తుంది. ఈ నిర్ణయం దేశీయ నిర్వహణ, మరమ్మత్తు మరియు ఓవర్‌హాల్ పరిశ్రమతో భారతదేశాన్ని గ్లోబల్ ఏవియేషన్ హబ్‌గా మార్చే లక్ష్యం కోసం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవనుంది.

ఈ పరిణామం గురించి వ్యాఖ్యానిస్తూ, నాయుడు మాట్లాడుతూ, "MRO వస్తువులపై ఏకరీతిన 5% IGST రేటును ప్రవేశపెట్టడం విమానయాన రంగానికి ఒక పెద్ద ప్రోత్సాహం అని చెప్పచ్చు. గతంలో వివిధ విమాన భాగాలు, ఇన్వర్టెడ్ డ్యూటీ స్ట్రక్చర్ మరియు MRO ఖాతాలలో GST జమ చేయడం వంటి వాటితో పాటూ 5%, 12%, 18% మరియు 28% వంటి వివిధ GST రేట్లు ఉన్న విషయం మనకు తెలిసిందే. ఈ కొత్త విధానం ఈ అసమానతలను తొలగిస్తుంది. అలాగే పన్ను నిర్మాణాన్ని సులభతరం చేయడంతోపాటూ MRO రంగంలో మరింత వృద్ధి జరిగేలా ప్రోత్సహిస్తుంది."

ఈ మార్పును సాధ్యం చేయడంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వం పాత్ర గురించి కేంద్ర మంత్రి నొక్కి మరీ చెప్పారు. "ప్రధాని మోడీ మార్గదర్శకత్వంలో, మేము ఆత్మ నిర్భర్ భారత్ చొరవకు కట్టుబడి ఉన్నాము. భారతదేశాన్ని ప్రముఖ విమానయాన హబ్‌గా మార్చడానికి ఆయన మద్దతు ఈ విధానాన్ని ముందుకు తీసుకెళ్లడంలో మరింత కీలకమైనది" అన్నారాయన.

2024, జూన్ 22న జరిగిన 53వ సమావేశంలో GST కౌన్సిల్ సిఫార్సు చేసిన ఈ పాలసీ సర్దుబాటును సాధించడానికి శ్రద్ధగా పనిచేసిన పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ మరియు ఇతర వాటాదారుల యత్నాలను కేంద్ర మంత్రి ఈ సందర్భంగా ప్రశంసించారు. ఏకరీతి 5% IGST రేటు తగ్గించడం ద్వారా నిర్వహణ ఖర్చులు, పన్ను క్రెడిట్ సమస్యలను పరిష్కరించడం మరియు పెట్టుబడిని ఆకర్షించడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ క్రమంలో- భవిష్యత్ అవకాశాలను హైలైట్ చేస్తూ, రామ్మోహన్ నాయుడు ఇలా అన్నారు. "భారతదేశాన్ని ప్రముఖ విమానయాన కేంద్రంగా మార్చడమే మా లక్ష్యం. 2030 నాటికి భారతీయ MRO పరిశ్రమ $4 బిలియన్ల పరిశ్రమగా మారుతుందని అంచనా వేయడం జరిగింది. ఈ విధాన మార్పు అనేది MRO సేవల కోసం, ఆవిష్కరణను నడిపించడం మరియు స్థిరమైన వృద్ధిని నిర్ధారించడం కోసం అవసరమైన బలమైన పర్యావరణ వ్యవస్థను నిర్మించడంలో కీలకమైన దశ అని చెప్పచ్చు.."

ఈ చర్య భారతీయ MRO రంగం యొక్క పోటీతత్వాన్ని గణనీయంగా పెంపొందిస్తుందని, ఆవిష్కరణ మరియు సామర్థ్యాన్ని మరింత పెంపొందిస్తుందని అన్నారు. అలాగే బలమైన మరియు సమర్థవంతమైన విమానయాన రంగాన్ని సృష్టిస్తుందని మంత్రిత్వ శాఖ విశ్వసిస్తోంది.

## ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం ఈ ఏడాది మేలో జరిగిన ఎన్నికల సందర్భంగా తగు రీతిలో సేవలు అందించిన చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ సేవకులకు మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్, విద్యార్థులను ప్రశంసిస్తూ ఈ సర్టిఫికెట్లు పంపించారని వాటిని అందజేసి అభినందించడం జరిగిందని కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి మాల్యాద్రి తెలిపారు.

## దివ్యాంగులకు నేషనల్ స్కాలర్ షిప్స్



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** దివ్యాంగ విద్యార్థులు నేషనల్ స్కాలర్ షిప్ కు అక్టోబరు 31వ తేదీ లోగా దరఖాస్తులు సమర్పిం చాలని విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు వయోవృద్ధులు శాఖ సహాయ సంచాలకులు కె కవిత తెలిపారు. ఈ మేరకు మంగళ వారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారిత మత్రింత్వ శాఖ 2024-25 విద్యా సంవత్సరానికి నేషనల్ స్కాలర్ షిప్ లకు దరఖాస్తులు ఆహ్వానిస్తుందని అన్నారు. ప్రి మెట్రిక్, పోస్ట్ మెట్రిక్, ఉన్నత చదువులకు ఉపకార వేతనాలకు దివ్యాంగ విద్యార్థులకు నేషనల్ స్కాలర్ షిప్ పోర్టల్ లో ధరఖాస్తు చేసుకోవాలని ఆమె చెప్పారు. పార్వతిపురం మన్యం జిల్లాలో గల దివ్యాంగ విద్యార్థులు నేషనల్ స్కాలర్ షిప్ పోర్టల్ www.scholarships.gov.in వెబ్ సైట్ లో 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రి మెట్రిక్ ఉపకార వేతనాలకు ఆగష్టు 31వ తేదీ లోగా ధరఖాస్తు చేయాలని ఆమె అన్నారు. ఇంటర్మీడియట్ నుండి పోస్టుగ్రాడ్యుయేషన్ చదువుతున్న విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు అక్టోబరు 31వ తేదీ లోగా ధరఖాస్తు చేయాలని ఆమె చెప్పారు. దివ్యాంగ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# ఘనంగా పారిశుద్య వారోత్సవాలు ప్రారంభం

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో పారిశుద్య వారోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. జిల్లా కలెక్టరు ఎ. శ్యామ్ ప్రసాద్ స్థానిక వై కె ఎం కాలనీలో పారిశుద్య వారోత్సవాలను ప్రారంభించారు. చేతులు పరిశుభ్రంగా కడుగుకునే విధానాన్ని నిర్వహించారు. పారిశుధ్య పోస్టర్ ను లాంఛనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, సామాజిక పారిశుధ్యం పాటించాలన్నారు. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య కార్యక్రమం దోహదం చేస్తుందని అన్నారు. మహిళలు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. పారిశుద్య వారోత్సవాలు ఈ నెల 16వ తేది నుండి వచ్చే నెల రెండవ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. పారిశుధ్య వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంను మండల ప్రత్యేక అధికారులు, స్థానిక ప్రజాప్రతినిదులు, ప్రజలు భాగస్వామ్యంతో ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు మండల స్థాయిలో ప్రజాప్రతినిధులతో పారిశుధ్య నిర్వహణ ప్రారంభోత్సవ కార్యక్రమాలు, ఇంటింటికి కరపత్రాల పంపిణీ, ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 18వ తేదీన పారిశుధ్య నిర్వహణ అవగాహన సదస్సులు, విద్యాసంస్థల్లో విద్యార్థులకు కార్యక్రమం పై అవగాహన కల్పించుట, గ్రామపంచాయతీలో స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఉపాధి హామీ పథకం సంఘ సభ్యులకు పారిశుధ్య నిర్వహణపై సమన్వయ అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుంది. పారిశుధ్యవారోత్సవాలు ప్రారంభ కార్యక్రమాలలో పంచాయతీరాజ్ శాఖ, వైద్యఆరోగ్యం, మునిసిపాలిటీ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు. ఘనంగా పారిశుద్య వారోత్సవాలు ప్రారంభం.



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో పారిశుద్య వారోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. జిల్లా కలెక్టరు ఎ. శ్యామ్ ప్రసాద్ స్థానిక వై కె ఎం కాలనీలో పారిశుద్య వారోత్సవాలను ప్రారంభించారు. చేతులు పరిశుభ్రంగా కడుగుకునే విధానాన్ని నిర్వహించారు. పారిశుధ్య పోస్టర్ ను లాంఛనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, సామాజిక పారిశుధ్యం పాటించాలన్నారు. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య కార్యక్రమం దోహదం చేస్తుందని అన్నారు. మహిళలు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. పారిశుద్య వారోత్సవాలు ఈ నెల 16వ తేది నుండి వచ్చే నెల రెండవ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. పారిశుధ్య వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంను మండల ప్రత్యేక అధికారులు, స్థానిక ప్రజాప్రతినిదులు, ప్రజలు భాగస్వామ్యంతో ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు మండల స్థాయిలో ప్రజాప్రతినిధులతో పారిశుధ్య నిర్వహణ ప్రారంభోత్సవ కార్యక్రమాలు, ఇంటింటికి కరపత్రాల పంపిణీ, ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 18వ తేదీన పారిశుధ్య నిర్వహణ అవగాహన సదస్సులు, విద్యాసంస్థల్లో విద్యార్థులకు కార్యక్రమం పై అవగాహన కల్పించుట, గ్రామపంచాయతీలో స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఉపాధి హామీ పథకం సంఘ సభ్యులకు పారిశుధ్య నిర్వహణపై సమన్వయ అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుంది. పారిశుధ్యవారోత్సవాలు ప్రారంభ కార్యక్రమాలలో పంచాయతీరాజ్ శాఖ, వైద్యఆరోగ్యం, మునిసిపాలిటీ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీశైలం క్షేత్రంలో చంద్రలింగాన్ని చుట్టుకున్న నాగుపాము



ఆంధ్రప్రదేశ్ లోని శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయంలో అద్భుతం చోటుచేసుకుంది. మల్లికార్జున స్వామి చెంతకు వాసుకి చేరుకుంది. స్వామి ప్రతిరూపమైన లింగాన్ని చుట్టుకుని కనిపించడంతో భక్తులు మైమరిచిపోయారు. ఈ అరుదైన దృశ్యాన్ని చూసేందుకు భక్తులు ఎగబడ్డారు. నంద్యాల జిల్లా నల్లమల అడవుల్లోని ప్రసిద్ధ శ్రీశైల క్షేత్రం నిత్యం భక్తులతో కిటకిటలాడుతుంది. ఈ క్షేత్రంలోని పాతాళ గంగ వద్ద చంద్రలింగం ఉంది. భక్తులు నిత్యం దర్శించుకునే ఈ లింగం వద్ద మంగళవారం అద్భుతం జరిగింది. చంద్రలింగాన్ని దర్శించుకోవడానికి వెళ్లిన భక్తులకు లింగాన్ని చుట్టుకున్న నాగుపాము కనిపించింది.

ఇది చూసి మల్లికార్జున స్వామి వద్దకు వాసుకి వచ్చి చేరిందని విశ్వసిస్తూ భక్తులు తన్మయత్వం చెందారు. ఈ విషయం తెలిసి భక్తులు ఆలయానికి పోటెత్తారు. కాగా, అటవీ ప్రాంతం కావడంతో ఆలయం చుట్టుపక్కల పాములు తిరుగాడటం సాధారణమే కానీ ఇలా లింగాన్ని ఓ పాము చుట్టుకుని కనిపించడం అసాధారణమని ఆలయ సిబ్బంది తెలిపారు. గతంలో ఇలాంటి సంఘటన జరిగినట్లు వినలేదని పేర్కొన్నారు. ఈ అసాధారణ దృశ్యాన్ని కొంతమంది భక్తులు వీడియో తీసి సోషల్ మీడియాలో షేర్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ గా మారింది.

# మహిళలు వ్యాపార దిగ్గజాలు కావాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** స్వయం సహాయక సంఘాల్లో గల మహిళలు వ్యాపార దిగ్గజాలు కావాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ అన్నారు. జిల్లా మహిళా సమాఖ్య 22వ సర్వసభ్య సమావేశం మంగళవారం జిల్లా మహిళా సమాఖ్య భవనంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహిళలు వ్యాపారరీత్యా మరింత అభివృద్ధి సాధించడమే కాకుండా జిల్లాకు ఒక గుర్తింపును తీసుకురావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ప్రతి వస్తువును మహిళా సంఘాలు మార్కెట్ చేసే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ప్రస్తుతం మహిళలు ఆర్జిస్తున్న లాభాలు రెండింతలు పెరగాలని ఆయన ఆకాంక్షించారు. మహిళలు సివిల్ పనుల కాంట్రాక్టులో సైతం ప్రవేశం చేయవచ్చని సూచించారు. మహిళలకు అన్ని రంగాల్లో ప్రవేశించే శక్తియుక్తులు ఉన్నాయని వాటిని గ్రహించాలని ఆయన సూచించారు సమాజాన్ని మహిళలే నడిపిస్తున్నారని, స్వయం సహాయక సంఘ సభ్యులు బ్యాంకులకు దీటుగా వ్యవహారాలను నడిపిస్తున్నారని ఆయన కితాబ్బి ఇచ్చారు. తాము నిర్వహిస్తున్న వ్యాపార కార్యకలాపాలను సైతం అద్భుతంగా చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు మెరుగుపడాలని, ప్రతి ఒక్కరూ ఆర్థిక సుస్థిరత సాధించాలని ఆయన పేర్కొన్నారు. మహిళలు సంఘాలుగా, వ్యక్తిగతంగా ఆర్థికంగా బలోపేతం కావలసిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఆయిల్ పామ్, కోళ్ల పెంపకం, కూరగాయల పెంపకం, డ్రాగన్ ఫ్రూట్ పెంపకం వంటి వ్యవసాయ కార్యకలాపాలతో పాటు ఊదొత్తుల తయారీ, టైలరింగ్ బ్యూటీషియన్ వంటి వ్యవసాయేతర రంగాల్లోనూ అందె వేసిన చేయిగా ఎదగవచ్చని ఆయన అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అనేక పథకాల ద్వారా పెట్టుబడులు పెట్టవచ్చని తద్వారా మంచి లాభాలు సాధించవచ్చని సూచించారు. ప్రతి మహిళ ఏడాదికి కనీసం రెండు మూడు లక్షల రూపాయల ఆదాయం ఆర్జించాలని అన్నారు. సభ్యులుగా లేని వారికి కూడా అవగాహన కల్పించి ఆర్థిక ఉన్నతికి పాటుపడాలని చెప్పారు.



**సామాజిక బాధ్యత వహించాలి**

సమాజంలో వివిధ రంగాల్లో సమష్టిగా కృషి చేయడం వల్ల సమాజంలోని అనర్ధాలను పారదోలవచ్చని కలెక్టర్ శ్యాంప్రసాద్ అన్నారు. ఇందుకు స్వయం సహాయక సంఘాల సభ్యులు సామాజిక బాధ్యతతో పనిచేసి సహకరించాలని సూచించారు. బాల్యవివాహాలు ఎక్కడ జరగకుండా చూడాలని కోరారు. 18 సంవత్సరాల లోపు వయస్సులో గర్భం దాల్చడం వలన అనేక అనర్ధాలు సంభవిస్తాయని, అనారోగ్య పరిస్థితులకు దారితీస్తుందని తెలిపారు. జిల్లాలో రక్తహీనత కనిపిస్తుందని దీనిని పారదోలాల్సిన అవసరం ఉందని చెప్పారు. గ్రామంలో గర్భిణీ స్త్రీని గ్రామంలోని మహిళలు దత్తత తీసుకోవాలని తద్వారా ఆమెను నిరంతరం పర్యవేక్షణ చేసి రక్తహీనత లేకుండా చేయడం మాత్రమే కాకుండా పౌష్టికాహారం, ఆరోగ్యం వంటి అంశాలను పరిశీలించవచ్చని చెప్పారు. ప్రతి మహిళ ఆసుపత్రిలో మాత్రమే ప్రసవం కావడానికి ప్రతి ఒక్కరు దోహదం చేయాలని అన్నారు. ముగ్గురు, నలుగురు పిల్లలను కనడం కూడా కొన్ని ప్రాంతాల్లో చూస్తున్నామని, అటువంటి పరిస్థితులపై అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పిల్లల్ని చదివించాలని సూచించారు. గ్రామంలో ఆహ్లాదకర వాతావరణం ఉండాలని అందుకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దీనికి అందరూ కృషి చేయాలని ఆయన అన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై సత్యమనాయుడు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు దాదాపు శతశాతం తిరిగి చెల్లింపులను చేస్తున్నారని అన్నారు. జిల్లాలో మహిళా మార్ట్ లను నిర్వహించడం జరుగుతుందని, ఆరు నెలల సమయంలోనే రూ .79 లక్షల విలువగల మార్కెటింగ్ చేయడం జరిగిందని చెప్పారు. వన్ ధన్ వికాస్ కేంద్రాల ద్వారా కొండచిపుర్లు, పసుపు, చింతపండు, అగర్బత్తి తదితర ఉత్పత్తులను చేస్తూ ఆదాయార్జనగా సంఘాలు నడుస్తున్నాయన్నారు.జిల్లా మహిళా సమాఖ్య ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉత్పత్తుల ప్రదర్శనను జిల్లా కలెక్టరు పరిశీలించారు. ఈ సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కే రామచంద్రరావు, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి ఓ ప్రభాకర్ రావు, జి సి సి డివిజనల్ మేనేజర్ వి మహేంద్ర కుమార్, లీడ్ బ్యాంక్ మేనేజర్ జేఎల్ఎన్ మూర్తి, నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి డి ఎస్ దినేష్ కుమార్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ సహాయ సంచాలకులు పి సీతారాం, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు ఆరిక శాంతి కుమారి, జిల్లా పశుసంవర్ధక అధికారి ఎస్ మన్మధరావు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భూములు దోచుకున్నారని ఊరికే అనడం కాదు... ఆధారాలు చూపించండి: పేర్ని నాని

ఎన్నికల ముందు తమపై ఏ విధంగా విషం చిమ్మారో, ఇప్పుడు కూడా టీడీపీ, దాని మిత్ర పక్షాలు అదే రీతిలో వ్యవహరిస్తున్నాయని వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని ధ్వజమెత్తారు. బట్ట కాల్చి ముఖంపై వేసే వైఖరిని ఇంకా కొనసాగిస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహజ వనరుల దోపిడీ అంశంపై శ్వేతపత్రం విడుదల చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, పేర్ని నాని మీడియా సమావేశం ఏర్పాటు చేసి విమర్శనాస్త్రాలు సంధించారు. ఎంతో అనుభవం ఉందని మీరు చెప్పుకుంటున్నారు కదా... ఊరికే భూములు దోచుకున్నారని అనడం కాదు... మీలో ఖలేజా ఉంటే... ఆధారాలను ఈ సమాజం ముందు పెట్టండి అని డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఏ దళితుల భూమిని ఏ ఎమ్మెల్యే, ఏ మంత్రి బదలాయించుకున్నాడో చెప్పాలి కదా అని నిలదీశారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ, రెవెన్యూ శాఖ మీవే కదా... అధికారంలో ఉన్నది మీరే కదా... ఎందుకు నిరూపించలేకపోతున్నారు? అంటూ పేర్ని నాని మండిపడ్డారు.

అధికారం కోసం ఐదు పదుల వయసున్న కుర్రాడితో పోటీ పడి, ఆ కుర్రాడ్ని నాశనం చేయడం కోసం విషం చిమ్మే దిక్కుమాలిన మార్గం ఎంచుకున్నారు అంటూ విమర్శించారు. అలవికాని హామీలు ఇచ్చి, వాటిని అమలు చేయలేక ఈ 35 రోజుల్లో దిక్కులు చూడడం తప్ప మీరు చేస్తున్నదేంటి? అని పేర్ని నాని ప్రశ్నించారు.

# స్త్రీలు వే ప్రొటీన్ తినొచ్చా?



ప్రొటీన్ షేక్ తీసుకుంటే కండలు తిరిగిన దేహం సొంతం అవుతుందని, కొవ్వు కరిగి మంచి షేప్ వస్తుందని ఎంతో మంది నమ్ముతుంటారు. వే ప్రొటీన్ తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన ప్రొటీన్లు అంది, కేలరీలు తక్కువ తీసుకుంటామని అంటారు.

ప్రొటీన్లు కండరాలను రిపేర్ చేసి, వృద్ధి చెందేందుకు దోహదం చేస్తాయని అంటారు. వే ప్రొటీన్ సప్లిమెంట్లు ప్రొటీన్ షేక్స్, బార్‌ల రూపంలో లభిస్తాయి. అయితే కొందరు ఈ ప్రొటీన్ ను స్త్రీలు తీసుకోవద్దని, వే ప్రొటీన్ ఓ స్టెరాయిడ్ అని, ప్రొటీన్ కిడ్నీలను దెబ్బతీస్తుందని చెబుతుంటారు. అందులో ఎంత నిజం ఉంది, అవన్నీ అపోహలా.. నిజాలా అనేది ఇప్పుడు తెలుసుకుందాం.

వే ప్రొటీన్ అంటే ఏంటి? వే ప్రొటీన్ అనేది పాల నుంచి తీసిన ప్రొటీన్. జున్ను తయారీ నుంచి మిగిలిపోయిన ద్రవం. ఇది మూడు రూపాల్లో లభిస్తుంది. వే ప్రొటీన్ కాన్సన్‌ట్రేట్, వే ప్రొటీన్ ఐసోలేట్, వే ప్రొటీన్ హైడ్రోలైసేట్. వే ప్రొటీన్ కాన్సన్‌ట్రేట్‌ను సాధారణంగా ఎక్కువగా మంది తీసుకుంటారు. ఇందులో 70 - 80 శాతం ప్రొటీన్ ఉంటుంది. వే ప్రొటీన్ ఐసోలేట్ అనేది స్వచ్ఛమైనది. ఇందులో 90 శాతం కంటే ఎక్కువ ప్రొటీన్ ఉంటుంది. వే ప్రొటీన్ హైడ్రోలైసేట్ అనేది అత్యంత ప్రాసెస్ చేసిన రూపం. ఇది తీసుకుంటే పోషకాలు త్వరగా శోషించబడతాయి.

30 గ్రాముల వే ప్రొటీన్‌లో ఉండే పోషకాలు: 120 కేలరీలు 24 గ్రాముల ప్రొటీన్ 2 గ్రాముల ఫ్యాట్ 3 గ్రాముల కార్బోహైడ్రేట్లు 1 గ్రాము చక్కెర విటమిన్లు, మినరల్స్, కాల్షియం, ఐరన్, విటమిన్ బి12 లాంటివి కూడా ఉంటాయి.

**వే ప్రొటీన్ మరియు స్త్రీలు:** మహిళలు కూడా వే ప్రొటీన్ ను తీసుకోవచ్చు. వారి ఆహారంలో ప్రొటీన్ తీసుకోవడం వల్ల పోషకాహార లోపం తలెత్తదు. అలాగే వే ప్రొటీన్ తీసుకుంటే స్త్రీలు పురుషుల్లాగా ఏం కనిపించరు. వే ప్రొటీన్ ను స్త్రీలు తీసుకోవద్దని చాలా మంది అనుకుంటారు. ఎందుకంటే స్త్రీలు కండలు పెంచితే పురుషుల్లా కనిపిస్తారని అపోహ. ఇది వారికి అవసరమైన పోషకాలు అందించడంలో సహాయ పడుతుంది. ఫిట్‌నెస్ లక్ష్యాలను అందుకోవడంలో సహాయ పడుతుంది. లీన్ కండర ద్రవ్యరాశిని నిర్మించడంలో, కండరాలని రిపేర్ చేయడంలో దోహదపడుతుంది.

**వర్కవుట్ తర్వాత మాత్రమే వే ప్రొటీన్ తీసుకోవాలి!** వర్కవుట్ తర్వాత మాత్రమే వే ప్రొటీన్ తీసుకోవాలన్నది చాలా మందికి ఉన్న అపోహ. వ్యాయామం తర్వాత ప్రొటీన్ తీసుకోవడం వల్ల కండరాలు రిపేర్ అవుతాయని, పెరుగుదలను మెరుగుపరుస్తాయన్నది నిజం. అయితే వే ప్రొటీన్ ను రోజులో ఎప్పుడైనా తీసుకోవచ్చు. అల్పాహారం సమయంలో తీసుకుంటే రోజుకు కావాల్సిన ప్రొటీన్ తీసుకోవడం పెంచడానికి సహాయపడుతుంది.

**వే ప్రొటీన్ కేవలం అథ్లెట్లు, బాడీబిల్డర్లకు మాత్రమే:** అథ్లెట్లు, బాడీ బిల్డర్లు ఎక్కువాగ వే ప్రొటీన్ తీసుకుంటారు. అయితే ఆహారంలో ప్రొటీన్ తీసుకోవడాన్ని పెంచాలనుకునే ప్రతి ఒక్కరూ వే ప్రొటీన్ తీసుకోవచ్చు. వే ప్రొటీన్ కండర ద్రవ్యరాశిని నిర్వహించడానికి సహాయపడుతుంది. వే ప్రొటీన్ తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన అమైనో ఆమ్లాలు, ఇతర పోషకాలను అందించడం ద్వారా మొత్తం ఆరోగ్యం మెరుగుపడుతుంది.

**వే ప్రొటీన్ ఒక స్టెరాయిడ్:** వే ప్రొటీన్ కేవలం ప్రొటీనే. స్టెరాయిడ్ కాదు. ఇందులో ఎలాంటి హార్మోన్లు ఉండవు. ఇందులో కేవలం ప్రొటీన్లు మాత్రమే ఉంటాయి.

**వే ప్రొటీన్ కిడ్నీలను దెబ్బతీస్తుంది:** పరిమితంగా వే ప్రొటీన్ తీసుకోవడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మితంగా తీసుకోవడం వల్ల కిడ్నీ సమస్యలు రావు. అయితే పరిమితి దాటితే ఆరోగ్య సమస్యలు తలెత్తుయి.

# మధుమేహ నియంత్రణకు ఈ పానీయాలు



ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశంలో మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య ఎక్కువగా ఉంది. మన ఆహారం, జీవనశైలి ప్రభావం వల్ల మధుమేహం, అధిక రక్తపోటు వంటి వ్యాధులు రోజురోజుకూ మనల్ని ప్రభావితం చేస్తున్నాయి. ముఖ్యంగా మధుమేహం ప్రజలలో సాధారణం. ప్యాంక్రియాస్ తక్కువ లేదా ఇన్సులిన్ ఉత్పత్తి చేయనప్పుడు ఈ దీర్ఘకాలిక వ్యాధి సంభవిస్తుంది.

మధుమేహం ప్రారంభమైతే, వైద్యుడిని సంప్రదించి మందులు తీసుకోండి. అయితే కొన్ని ఆహార నియమాలను పాటించడం ద్వారా సహజంగా మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చు. శరీరంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుకుంటే మధుమేహం పెద్ద సమస్య కాదు.

మధుమేహం నియంత్రణ పానీయాలు: 1. **కాకరకాయ జ్యూస్ (బిట్టర్ గార్డ్ జ్యూస్)** మధుమేహ వ్యాధిగ్రస్తులకు పొట్లకాయ రసం ఉత్తమమైన పానీయం. ఇది సహజంగా శరీరంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇన్సులిన్‌ని సక్రియం చేస్తుంది. కరేలా జ్యూస్ తీసుకోవడం వల్ల శరీరం చక్కెర ను తగినంతగా ఉపయోగించుకుంటుంది మరియు చక్కెరను కొవ్వుగా మార్చదు. బరువు తగ్గడంలో కరేలా జ్యూస్ కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గించే చరాంటిన్ అనే ఏజెంట్‌ను సక్రియం చేస్తుంది. ఇది శరీరంలో చక్కెర స్థాయిని ఎఫెక్టివ్ గా కంట్రోల్ చేస్తుంది.

**2. మెంతి నీరు:** మధుమేహాన్ని సహజసిద్ధంగా నియంత్రించేందుకు మెంతి నీరు ఎంతో మేలు చేస్తుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మెంతి గింజల నీరు తాగడం మంచిది. 10 గ్రాముల మెంతి గింజలను నీటిలో నానబెట్టి ఆ నీటిని తాగితే శరీరంలో చక్కెర స్థాయి తగ్గుతుంది. శరీరంలో కార్బోహైడ్రేట్లు మరియు చక్కెర స్థాయిలను గ్రహించడంలో సహాయపడుతుంది. శరీరంలో చక్కెరను సక్రమంగా వినియోగించుకోవడానికి కూడా మెంతి నీరు ఉపయోగపడుతుంది.

**3. బార్లీ నీరు:** బార్లీలో నీటిలో కరగని ఫైబర్ ఉంటుంది, ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను స్థిరీకరించడంలో సహాయపడుతుంది. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులు బార్లీ నీటిని తాగడం చాలా మంచిది.

**4. చమోమిలే టీ:** ఇది డయాబెటిస్‌కే కాకుండా వివిధ దీర్ఘకాలిక వ్యాధులకు కూడా దివ్యౌషధం. ఇది యాంటీఆక్సిడెంట్ మరియు క్యాన్సర్ నిరోధక లక్షణాలను కూడా కలిగి ఉంది మరియు శరీరంలో చక్కెర స్థాయిలను నిర్వహించడంలో సహాయపడుతుంది. రోజూ క్రమం తప్పకుండా చమోమిలే టీ తాగితే, శరీరంలో ఇన్సులిన్ పరిమాణం సాధారణంగా ఉంటుంది. మీరు నిమ్మరసంతో చమోమిలే టీని త్రాగవచ్చు.

**5. కూరగాయల రసం:** ఆకుకూరలు, ముల్లంగి తదితర కూరగాయల జ్యూస్‌ని తయారు చేసి తాగవచ్చు.తక్కువ షుగర్ ఉన్న వారు కూరగాయల నుంచి జ్యూస్‌ని రెగ్యులర్‌గా తీసుకుంటే షుగర్ లెవెల్ అదుపులోకి వస్తుంది. అటువంటి కూరగాయల రసం తీసుకునేటప్పుడు, బదులుగా చక్కెరను ఉపయోగించవద్దు, కొంచెం ఉప్పు లేదా నిమ్మరసం పిండడం మంచిది.

**6. మూలికల టీ:** హెర్బల్ టీ లేదా గ్రీన్ టీని రెగ్యులర్ గా తీసుకోవచ్చు. ఇది చక్కెర స్థాయిని నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. మీరు భోజనం లేదా అల్పాహారం తర్వాత అర కప్పు హెర్బల్ టీని తాగితే, ఇన్సులిన్ స్థాయి మెరుగుపడుతుంది. మందార, అల్లం, పుదీనా, ఇవి ఉన్న హెర్బల్ టీ తాగడం మధుమేహానికి మంచిది.

**7. గ్రీన్ స్మూతీస్:** వేసవిలో కూడా గ్రీన్ స్మూతీలు మంచివి. పాలక్, చేదు వంటి కూరగాయలతో చేసిన స్మూతీలు ఆరోగ్యానికి చాలా మంచివి. ఈ స్మూతీలను ప్రొటీన్ పౌడర్ మరియు కొన్ని పండ్లతో కలిపి తీసుకోవచ్చు.

# అరటిపండు, బొప్పాయి కలిపి తినకూడదు?



రోజుకో పండు తినండి ఆరోగ్యంగా ఉండండి అని పోషకాహార నిపుణులు చెబుతూ ఉంటారు. అయితే కొంతమంది పండ్లను జ్యూస్, సలాడ్ రూపంలో తీసుకోవడనికి ఇష్టపడతారు. అయితే ఈ సలాడ్ తయారీలో రకరకాల పండ్లను కాంబినేషన్స్ ను ఉపయోగిస్తారు. తమ టెస్టుకు తగినట్లు .. ఆయా కాలంలో దొరికే పండ్లను సలాడ్ లో చేరుస్తారు. ఈ నేపథ్యంలో కొందరు అరటి పండు, బొప్పాయి ముక్కలను కూడా కలుపుతారు. ఇలా ఈ రెండు పండ్లను కలిపి తినడం వలన ఆరోగ్యమా.. అనారోగ్యమా ఏమంటున్నారో తెలుసుకోండి..

ప్రకృతి మనిషికి అందించిన ఔషధాలలో పండ్లు ఒకటి. వీటిని రెగ్యులర్ గా లేదా సీజన్ లో దొరికే పండ్లను ఆయా సీజన్ లో తినడం వలన శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అయితే సలాడ్ రూపంలో లేదా రకరకాల పండ్లను కలిపి తినే అలవాటు ఉంటె.. అరటి పండు, బొప్పాయి పండు కలిపి తింటారు. ఈ అలవాటు వలన కలిగే ఆరోగ్య సమస్యలు ఏమిటో తెలుసా..

సీజన్ తో పనిలేకుండా ఏడాదిపొడవునా దొరికే పండ్లలో అరటిపండు, బొప్పాయిలు ఉన్నాయి. వీటిని కలిపి తింటే ఆరోగ్యానికి మంచిదా అని ఆలోచిస్తే.. ఖచ్చితంగా ఆరోగ్యానికి చెడు చేస్తాయి అని సమాధానం వస్తుంది. అయితే ఈ రెండు పండ్ల కాంబినేషన్.. జీర్ణవ్యవస్థ పై ఆధారపడి ఉంటుంది.

వాస్తవానికి అరటి పండు, బొప్పాయి రెండు ఆరోగ్యానికి మేలు చేసేవే.. అయితే అరటి, బొప్పాయి రెండు భిన్నమైన స్వభావాన్ని కలిగి ఉంటాయి. కనుక వీటిని కలిపి తినడం వలన ఆరోగ్య సమస్యలు ఏర్పడవచ్చు.. ముఖ్యంగా జీర్ణం తక్కువగా అయ్యేవారు తప్పని సరిగా అనారోగ్యాన్ని ఎదుర్కోవాల్సిందే అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కనుక ఈ రెండు పండ్ల కాంబినేషన్ తినకపోవడమే మంచిదని చెబుతున్నారు.

అరటిపండు, బొప్పాయి పండ్ల ముక్కలను సలాడ్ రూపంలో లేదా ఏ విధంగానైనా కలిపి తింటే వివిధ రకాల సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అజీర్ణం, వాంతులు, వికారం, తలనొప్పి, గ్యాస్టిక్ ప్రాబ్లెమ్, అసిడిటీ, అలర్జీ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

ముఖ్యంగా ఆస్తమా, లంగ్స్ ప్రాబ్లెమ్స్, శ్వాసకోశ ఇబ్బందులను ఎదుర్కొంటున్నవారు ఈ పండ్ల కాంబినేషన్ ప్రమాదకమని చెప్పవచ్చు. ఉబ్బసం తీవ్రమయ్యే అవకాశం ఉంది.

ఉబ్బసం మరియు ఇతర శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న రోగులు బొప్పాయి తినడం వల్ల తీవ్రమయ్యే అవకాశం ఉంది.

# కామెర్ల నుండి త్వరగా కోలుకోవాలంటే జంక్ ఫుడ్ కు దూరంగా ఉండండి



జాండీస్.. దీనినే కామెర్లు అని కూడా అంటారు. ప్రతి ఒక్కరూ ఈ వ్యాధి గురించి తప్పక తెలుసుకోవాలి. ఈ వ్యాధి బారినపడ్డ వ్యక్తి చర్మం, కళ్ళలోని తెల్లసొన పసుపు రంగులోకి మారడం ప్రారంభమవుతుంది. మూత్రం రంగు కూడా పసుపు రంగులోకి మారుతుంది.

కామెర్లు వచ్చినప్పుడు ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఎందుకంటే ఏ చిన్న నిర్లక్ష్యం చేసినా పరిస్థితిని మరింత దిగజార్చుతుంది. కామెర్లు ఉన్నప్పుడు, కొన్ని ఆహారాలు కాలేయంపై చెడు ప్రభావాన్ని చూపుతాయి. వేయించిన, కారంగా ఉండే ఆహారాన్ని తినకూడదు. ఎందుకంటే ఇది కాలేయాన్ని ప్రభావితం చేస్తుంది. కామెర్ల నుండి త్వరగా కోలుకోవడానికి వీలైనంత సాధారణ ఆహారాన్ని తినండి.

ఎక్కువగా టీ, కాఫీలు తాగకూడదని చాలా సార్లు వినే ఉంటారు. టీ, కాఫీలలో ఉండే కెఫిన్ ఆరోగ్యానికి హానికరం. ముఖ్యంగా కామెర్లు ఉన్న రోగులకు కాఫీ, టీలను నివారించండి.

కామెర్లు ఉంటే, జంక్ ఫుడ్ తినడం పూర్తిగా మానేయండి ఎందుకంటే వాటిలో ఎటువంటి పోషకాలు లేవు, కాబట్టి అవి కొవ్వును పెంచడానికి మాత్రమే పనిచేస్తాయి, కామెర్లు కొవ్వును పెంచే ఆహారాన్ని తినకూడదు.

శుద్ధి చేసిన చక్కెరలో అధిక ఫ్రక్టోజ్ కార్న్ సిరప్ ఉంటుంది. ఇది కాలేయంలో కొవ్వును నిల్వ చేయడానికి పనిచేస్తుంది. కాబట్టి కామెర్లు ఉంటే తక్కువ తీపి పదార్థాలను తినటం మంచిది. ఎందుకంటే దీన్ని ఎక్కువగా తినడం కాలేయానికి జీర్ణం కావడం కష్టం.

కామెర్లు ఉన్నవారు అరటిపండు తినకూడదు. అరటిపండులో ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థకు ఆటంకం కలుగుతుంది. ఇది మీ శరీరంలో బిలిరుబిన్ స్థాయిని పెంచడానికి పనిచేస్తుంది. ఇది కామెర్లను మరింత పెంచుతుంది.

# ఈ మిశ్రమం రోజూ రాస్తే చర్మం నిగనిగలాడుతూ మెరిసిపోవడం ఖాయం



అధునిక పోటీ ప్రపంచంలో వివిధ రకాల ఆహారపు అలవాట్లు, జీవనశైలి, కాలుష్యం వంటివి అందంపై ప్రభావం చూపిస్తుంటాయి. వయస్సు మీరకుండానే వృద్ధాప్య లక్షణాలు రావడం, పింపుల్స్ వంటివి ఏర్పడి అసహజంగా కన్పించడం సాధారణమైపోయింది. ఈ సమస్య నుంచి ఉపశమనం పొందాలంటే ఏం చేయాలి.

వాస్తవానికి సౌందర్య సంరక్షణకు మార్కెట్‌లో చాలా రకాల ఉత్పత్తులున్నాయి. చాలామంది మార్కెట్‌లో లభించే బ్యూటీ ఉత్పత్తులతో వివిధ రకాలుగా ప్రయత్నాలు చేస్తుంటారు. విఫలమౌతుంటారు. ఒక్కోసారి దుష్పరిణామాలు ఎదురౌతుంటాయి. కారణం వీటిలో ఉండే కెమికల్స్. అందుకే సౌందర్య పరిరక్షణకు సహజసిద్ధ పద్ధతులను ఆశ్రయిస్తే మెరుగైన ఫలితాలుంటాయి. దీనికోసం ముల్తానీ మిట్టీ, తేనె కాంబినేషన్ అత్యుత్తమమైందిగా బ్యూటీషియన్లు చెబుతుంటారు. అనాదిగా ఈ విధానం అమల్లో ఉన్నదే. ఈ రెండూ చర్మానికి చాలా ప్రయోజనకరం. ఈ రెండూ కలిపి రాయడం వల్ల చాలా రకాల చర్మ వ్యాధులు దూరమౌతాయి. తేనెలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలతో పాటు మాయిశ్చరైజింగ్ గుణాలు కూడా చర్మ సంరక్షణకు అద్భుతంగా ఉపయోగ పడతాయి. ముల్తానీ మిట్టీలో తేనె కలిపి రాయడం వల్ల చాలా సమస్యల్నించి విముక్తి పొందవచ్చు. ఈ రెంటినీ కలిపి ఎలా రాయాలి, ఎలాంటి ప్రయోజనాలున్నాయో విపులంగా పరిశీలిద్దాం..

ముల్తానీ మిట్టీ తేనె కలిపి రాయడం వల్ల పింపుల్స్ సమస్య దూరమౌతుంది. ఎందుకంటే ముల్తానీ మిట్టీ, తేనెతో ముఖంపై పేరుకునే అదనపు ఆయిల్, వ్యర్థాలు దూరమౌతాయి. ఫలితంగా పింపుల్స్ సమస్య తగ్గిపోతుంది. పింపుల్స్ సమస్యతో బాధపడుతుంటే ముల్తానీ మిట్టీ, తేనె మిశ్రమం అద్భుతంగా పనిచేస్తుంది. రోజూ క్రమం తప్పకుండా ముల్తానీ మిట్టీ, తేనె కలిపి రాయడం వల్ల ముఖంపై నిగారింపు వస్తుంది. చర్మం రంగు తేలుతుంది. ట్యానింగ్ సమస్యతో ఇబ్బంది పడుతుంటే రోజూ ముల్తానీ మిట్టీ, తేనె కలిపి రాసుకోవాలి. దీనివల్ల చర్మం మృదువుగా మారుతుంది. అంతేకాకుండా చర్మం డ్రై కాకుండా ఉంటుంది. చర్మాన్ని మృదువుగా, కోమలంగా చేస్తుంది.

ముల్తానీ మిట్టీలో కూలింగ్ గుణాలుంటాయి. దాంతో చర్మంలో మంట వంటి సమస్య పోతుంది. మీ చర్మం రెడ్‌నెస్ కూడా తొలగిపోతుంది. చర్మానికి కూలింగ్ చేకూ రుతుంది. చర్మం నిగనిగలాడుతుంది. రోజూ క్రమం తప్పకుండా రాస్తే 5-6 వారాల్లోనే ఫలితాలు చూడవచ్చు. చర్మం నిగారింపు, ముఖంపై ముడతలు లేకుండా ఉండేందుకు ఉపయోగపడుతుంది. ముల్తానీ మిట్టీ, తేనె మిశ్రమం అద్భుతమైన యాంటీ ఏజీయింగ్ ఏజెంట్‌లా పనిచేస్తుంది.

# లివర్‌పై ప్రతికూల ప్రభావం చూపించే పదార్థాలు

ఆధునిక జీవన విధానంలో వివిధ రకాల అనారోగ్య సమస్యలు ఉత్పన్నమౌతుంటాయి. ఇందులో ప్రధానమైనవి అధిక రక్తపోటు, డయాబెటిస్, కొలెస్ట్రాల్. ఈ వ్యాధుల ప్రభావం నేరుగా లివర్, కిడ్నీలు, గుండెపై పడుతుంటుంది. లివర్‌పై ప్రతికూల ప్రభావమంటే ప్రమాదకరంగానే భావించాలి.

లివర్ అనేది మనిషి శరీరంలో అతి ముఖ్యమైన అంగం అనడంలో ఏమాత్రం సందేహం అవసరం లేదు. ఎందుకంటే మనం తీసుకునే ప్రతి ఆహారం ప్రభావం నేరుగా లివర్‌పైనే పడుతుంటుంది. ప్రస్తుత జీవనశైలి, చెడు ఆహారపు అలవాట్ల కారణంగా లివర్‌పై ప్రతికూల ప్రభావం పడుతుంటుంది. ముఖ్యంగా మసాలా పదార్థాలు, మాంసాహారం అతిగా తినడం, జంక్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్ వంటివి లివర్ ఆరోగ్యాన్ని పాడు చేస్తాయి. జీవనశైలి సరిగ్గా లేకపోతే లివర్ పాడయ్యే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. అందుకే హెల్తీ ఫుడ్ అనేది చాలా అవసరం. కొన్ని రకాల ఆహార పదార్థాలు లివర్ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంటా యి. ఇలాంటి పదార్థాలను గుర్తించి డైట్ నుంచి దూరం చేయాలి.

లివర్ ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని పదార్థాలను డైట్ నుంచి దూరం చేయా ల్సిందే. అందులో ముఖ్యమై నవి జంతు ఉత్ప త్తులు. వాస్తవానికి జంతు ఉత్పత్తులనేవి ఆరోగ్యానికి ప్రయోజనం చేకూరుస్తుంటాయి. అయితే పరిమితి మించి తీసుకుంటే చెడు ప్రభావం పడుతుంది. ఎందుకంటే ఇందులో శాచ్యురేటెడ్ ఫ్యాట్ ఎక్కువగా ఉంటుంది. వెన్నతో సహా పాలు తీసుకోవడం లివర్‌కు మంచిది కాదు. లివర్ ఆరోగ్యంపై ప్రతికూలం ప్రభావం పడుతుంది.

లివర్ ఆరోగ్యాన్ని వెంటనే పాడు చేసేది ఆల్క హాల్. ఇది మీ ఆరోగ్యానికి ఏ మాత్రం మంచిది కాదు. ఆల్కహాల్ అనేది నెమ్మదిగా మీ ఆరోగ్యా న్ని పాడు చేస్తుంటుంది. అందుకే



లివర్ ఆరోగ్యం గా ఉండాలంటే ధూమపానం, మద్యపానానికి దూ రంగా ఉండాలి. మద్యం లివర్‌తో పాటు ఆరోగ్యా నికి కూడా హానికరమే. అందుకే మద్యపానం వదిలితే ఆరోగ్యం లక్షణంగా ఉంటుంది. సకల సమస్యలకు మూలకారణం మద్యపానం, ధూమపానాలే. స్వీట్స్ ఎక్కువగా తీసుకోవడం కూడా మంచిది కాదు. ఆరోగ్యానికి హాని కల్గిస్తాయి. షుగర్‌ను ఫ్యాట్‌గా మార్చడం లివర్ చేసే పని. ఎక్కువ స్వీట్స్ లేదా షుగర్ తినడం వల్ల ఎక్కువ ఫ్యాట్ ఉత్పత్తి అవుతుంది. ఈ పరిస్థితి దీర్ఘకాలం కొనసాగితే ఫ్యాటీ లివర్ వ్యాధి పెరుగుతుంది. అనారోగ్యం బాధిస్తుంది. స్థూలంగా చెప్పాలంటే లివర్ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది.

# జలుబు, ముక్కుదిబ్బడ, వదిలించుకునే మార్గాలు

ముక్కు దిబ్బడ. ఈ సమస్యతో చాలామంది సతమతమవుతుంటారు. మరీ ముఖ్యంగా రాత్రివేళ ఈ ముక్కు దిబ్బడ మరీ ఇబ్బంది పెడుతుంది. దీనితో నిద్ర కూడా సరిగా పట్టకుండా చాలా ఇబ్బంది పెడుతుంది. దీన్ని వదిలించుకునేందుకు ఆచరించాల్సిన చిట్కాలు ఏమిటో తెలుసుకుందాము.

తీవ్రమైన జలుబు లేదా ముక్కు పూర్తిగా మూసుకుపోయి దిబ్బడగా అనిపిస్తే వేడి నీటి ఆవిరిని పీల్చాలి.

ముక్కు దిబ్బడ వేధిస్తున్నప్పుడు గోరువెచ్చని నీటితో ముఖం కడుక్కుంటే సమస్య నుంచి



ఉపశమనం కలుగుతుంది.

ముక్కు దిబ్బడ వదిలించుకోవాలంటే స్పైసీ ఫుడ్ కూడా మంచి మార్గం. అలాంటి ఆహారంతో ముక్కుదిబ్బడ తగ్గుతుంది.

ముక్కు మూసుకుపోయి దిబ్బడగా వుంటే నాసల్ స్ప్రేలను తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తారు.

మంచినీరు, ఇతర ద్రవ పదార్థాలను అధికంగా తీసుకుంటే నాసికా భాగాలలో శ్లేష్మం సన్నబడి సైనస్‌లో ఒత్తిడి తగ్గి చికాకు తగ్గుతుంది.

ముక్కుదిబ్బడ మరీ ఇబ్బంది పెడుతుంటే వైద్యుడి సిఫార్సు మేరకు మందులు తీసుకుంటే సమస్య నుంచి బయటపడవచ్చు.

# ఒత్తిడి లేకుండా సునాయాసంగా బోధించవచ్చు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ & ఆంధ్రప్రదేశ్ చిల్డ్రన్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో కంచర పాలెం బి.ఎన్.ఆర్ ఫౌండేషన్ లో ట్యూషన్ కేంద్రాల నిర్వాహకుల ప్రాంతీయ శిక్షణా శిబిరం రెండు రోజులలలో వత్తిడి లేకుండా సునాయాసంగా ఎలా బోధించవచ్చు అనేది స్టేట్ రిసోర్స్ పర్సన్ డాక్టర్ అనంతలక్ష్మి, తెలుగు, ఇంగ్లీష్, మాథ్స్ తెలియజేశారు. సౌండ్స్, గుర్తించడం, బ్లెండ్ చేయడం తరువాత చదవడం ఈ ప్రక్రియ రివర్స్ లో చేసి పిల్లలు సులువుగా నేర్చుకునే ప్రక్రియను వదలివేసారు. అనేక దేశాలలో ఈ పద్ధతిలోనే భాష నేర్పిస్తారు. ఆక్టివిటీ ద్వారా అంకెలు లెక్కలు నేర్చుకుంటారు అందుకు భిన్నంగా ప్రతి ఒక్కటి గుర్తు పెట్టుకోవడం వలన ముందు నేర్చుకున్నవి మరచి పోవడం జరుగుతున్నది. అదే విధంగా ప్రముఖ కార్టూనిస్ట్ జి.హరి వెంకట్ పిల్లలకు కార్టూన్ల ద్వారా, కథల ద్వారా ఎంత కష్టమైన అంశాన్ని అయినా సులువుగా నేర్చుకుంటారు అనేది బొమ్మలు నేర్పించి వివరించారు. నేటి తరం విద్యార్థులు, నేర ప్రవృత్తికి ఎలా అలవాటు పడుతున్నారు, వాటి ప్రమాదాలను, వాటి నుంచి వారిని తప్పించి, మంచి పౌరులుగా ఎదిగేందుకు కావలసిన చర్యలను తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఏ జాగ్రత్తలు తీసుకోవాలో తో పాటు గ్రామాలు, నివాస ప్రాంతాలు చైల్డ్ సెంట్రిక్ గా వుండాలి ప్రజలు అందరూ పిల్లలు అందరూ వాళ్ళ పిల్లలు అనుకోవాలి. వారికీ భద్రత కల్పించాలి, వారి ప్రవర్తనలో వచ్చే మార్పులు గమనిస్తూ వుండాలి అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో విద్య కోసం ముఖ్యంగా ట్యూషన్ సెంటర్ల నిర్వహణకు సహకారం అందిస్తున్న " విశ్వ మానవ సంక్షేమ సంఘం " వ్యవస్థాపకులు మస్తాన్ రావు గారు సమాజం అంతా బాగుంటే పిల్లలు బాగుంటారు అందుకోసం పిల్లలలో కూడా విలువలు కోసం చెప్పాలి, పర్యావరణం, పరిశుభ్రత మొ,, వాటిలో పిల్లలు చురుకుగా పాల్గొనేలా ఈ సెంటర్లు వుండాలి అనేది వివరించారు. ఎల్లాజీ, షార్ట్ ఫిలిం డైరెక్టర్ మరియు ట్యూషన్ సెంటర్ నిర్వాహకులు ట్యూషన్ సెంటర్లు నిర్వహణ విధి విధానాలు, వీక్లీ, మంత్లీ, ఏన్యువల్ మాడ్యూల్స్ తయారుచేయడం ప్రణాళికలు ఎలా సిద్ధం చేసుకోవాలో వివరించారు. పిల్లలు నేర్చుకోలేరు అని ఆందోళనలో వారి పై విపరీతమైన ఒత్తిడి తెస్తున్న తలిదండ్రులు విద్యాలయాలు ఆలోచించాలి వారు నేర్చుకునే విధంగా మనము చెబుతున్నామా అనేది ఆలోచించాలి. వాళ్ళంతట వాళ్ళు చదువుకోవాలని అనిపించే విధంగా సెల్ఫ్ లెర్నర్స్ గా తయారు చేయడం కోసం ఈ కేంద్రాలు కృషి చేస్తాయని రమాప్రభ అన్నారు. శిక్షణా శిబిరం లో పాల్గొన్న వారు చాలా సంతృప్తితో, ఆనందంతో, నేర్చుకున్న అంశాలను అమలుచేయడం కోసం ప్రయత్నం చేస్తామని తెలియజేసారు.

# ఆసుపత్రుల పునర్వైభవం కోసం కృషి చేస్తాం: ఎంపీ శ్రీ భరత్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ సత్య కుమార్ గారి ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశం లో ఎంపీ శ్రీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రుల మౌలిక సదుపాయాలు, ఆరోగ్య భద్రతపై అవగాహన వంటి వివిధ సమస్యలపై చర్చించారు.

విశాఖలో ఆసుపత్రులు ఉత్తరాంధ్ర వాసులకు ఎన్నో సేవలు అందిస్తున్నాయి అని గత ప్రభుత్వం ఆసుపత్రులు మరియు అందులోని సదుపాయాల విషయంలో అశ్రద్ధ చూపింది అని ఆ సమస్యలన్నింటినీ అధి గమించి, రానున్న రోజుల్లో రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ సహకారాల తో విశాఖలో కేజీహెచ్ మరియు ఏఎంసీ అభివృద్ధి చేసి ఆసుపత్రులకు పునర్వైభవం తీసుకురావడానికి కృషి చేస్తామని ఎంపీ శ్రీ భరత్ అన్నారు.

సమావేశంలో సభ్యులు మరియు అధికారులు ఆసుపత్రుల మౌలిక సదుపాయాలు, ప్రజారోగ్య సంరక్షణ మరియు ఆరోగ్య సమస్యల పై అవగాహన వంటి వివిధ సమస్యలపై అభిప్రాయాలు తెలిపారు.. ఆసుపత్రుల సేవలను మెరుగుపరచడానికి, ప్రభుత్వ సహకారంతో మరింత మౌలిక సదుపాయాలు అందించేందుకు కృషి చేయాలని నిర్ణయించారు. కేజీహెచ్ మరియు ఏఎంసీ వంటి ప్రముఖ సంస్థలను మరింత అభివృద్ధి చేసి, ఉత్తరాంధ్ర వాసులకు మెరుగైన ఆరోగ్య సేవలను అందించడమే మా లక్ష్యం అని ఎంపీ శ్రీ భరత్ అన్నారు.

రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ సహకారంతో, విశాఖలోని ఆసుపత్రులకు అవసరమైన సదుపాయాలను అందించడం, మౌలిక వసతులను పునరుద్ధరించడం, మరియు ఆసుపత్రి సిబ్బందికి అవసరమైన వనరులను అందించడం ద్వారా, ఉత్తరాంధ్ర ప్రాంతంలో ప్రజారోగ్య సంరక్షణను మెరుగు పరచడంలో కీలకపాత్ర పోషిస్తామని ఎంపీ శ్రీ భరత్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గాజువాక ఎంఎల్ఏ పల్లా శ్రీనివాస్, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎంఎల్ఏ విష్ణు కుమార్ రాజు మరియు శృంగవరపుకోట ఎంఎల్ఏ లలిత కుమారి పాల్గొన్నారు.

# ఆగస్టు 6వ తేదీన ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల కలెక్టరేట్ కార్యాలయం ముందు శాంతియుత నిరసనలు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈరోజు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అల్లిపురం నీలం రాజశేఖర్ రెడ్డి భవన్, సిపిఐ కార్యాలయం నందు పత్రికా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి.జాన్సన్ బాబు , జిల్లా కార్యదర్శి యు నాగరాజు మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుండి 30వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులతో ముఖాముఖి నిర్వహిస్తున్నామని దీని ద్వారా విద్యార్థులు ఎదు ర్కొంటున్న అనేకమైన సమస్యలు తెలుసుకొని ఈ సమస్యలు పరిష్కారం కోసం ఆగస్టు 6 వ తేదీన అన్ని జిల్లా కలెక్టరేట్ ముందు శాంతియుత ధర్నాలు నిర్వహించి విద్యార్థుల సమ స్యలు ప్రభుత్వానికి తెలియజేస్తామని తెలిపారు. అలాగే గత ఏడు సంవత్స రాలుగా విద్యార్థులకు అందవలసిన దుప్పట్లు, ట్రంక్ పెట్టెలు, ప్లేట్లు ఇవ్వ లేదని అలాగే తొమ్మిది నెలలుగా మెస్ చార్జీలు విడుదల చెయ్యకపోవడంతో విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారం అందించడంలో ఆ యొక్క వార్డెన్స్ విఫలమవుతున్నారని దీనివల్ల విద్యార్థుల అనారోగ్యానికి గురయ్యి వాళ్ల విద్యాభ్యాసం మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ప్రభుత్వ హాస్టల్ కు సొంత భవనాలు కేటాయించాలని మెనూ సక్రమంగా అమలు చేయాలని హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు.డిగ్రీ ఆన్లైన్ అడ్మిషన్స్ వల్ల విద్యార్థులు కోరుకున్న కళాశాలలో సీట్లు పొందలేకపోతున్నారని కావున ఆన్లైన్ అడ్మిషన్స్ రద్దు చేయాలని అలాగే పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని యూనివర్సిటీలు ప్రక్షాళన చేసి వాటి యొక్క స్వయం ప్రతిపత్తి కాపాడాలని యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ పోస్టులతో పాటు ప్రొఫెసర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వానికి చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కే. హేమానంద్, మధు, శివ,నాగేష్ పాల్గొన్నారు.

# నేషనల్ మజ్దూర్ యూనియప్రధాన కార్యదర్శి వై.శ్రీనివారసారావు జన్మదిన వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాస రావు 56 వ జన్మదిన వేడుకలు ఆయన స్వగృహ మందు రాష్ట్రంలో అన్ని జిల్లాల నాయకులు కార్మికులు మరియు కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి వై. శ్రీనివాస రావు మాట్లాడుతూ కార్మికులకు ఏ చిన్న కష్టం వచ్చిన అది నా కష్టంగా భావించి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు అదేవిధంగా రాష్ట్రం లో అన్ని కమిటీలు కార్మికులకు చిన్న ఇబ్బంది కలిగిన వెంటనే స్పందించి పని చేయడం వల్లే కార్మికులకు యూనియన్ పట్ల విశ్వాసం అంకిత భావం పెరగడంతో ఆర్టీసీ లో నేషనల్ మజ్దూర్ యూనియన్ అతిపెద్ద యూనియన్ గా ఎదిగిందని అన్నారు.

గత హయంలో ఇప్పటి ప్రభుత్వం ఇచ్చిన 1/2019 సర్క్యులర్ అమలు అయ్యేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. కేడర్ స్ట్రెంత్ పేరిట కార్మికులు పడుతున్న ఇబ్బందులు తొలగించి అన్ని కేటగిరీ ప్రమోషన్ల భర్తీకి కృషి చేస్తున్నామన్నారు. ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అమలుకు అదేవిధంగా ఆర్టీసీ కార్మికులకు గతంలో ఉన్న విధంగా వైద్య సౌకర్యం అమలు అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. మిగిలి ఉన్న 2017 పే ఏరియర్స్ మరియు బాకీ ఉన్న ఎన్ క్యాష్ మెంటు ఇచ్చేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి శ్రీ.పి.వి.వి.మోహన్ రాష్ట్ర నాయకులు పి.పి.యం.రాజు, జి.రామారావు, వి.అప్పా రావు జోనల్ కార్యదర్శి యం.వి.అర్. మూర్తి, తిరుపతి జిల్లా కార్యదర్శి బి.యస్.బాబు.రీజినల్ చైర్మన్ ప్రాన్,జిల్లా అధ్యక్షులు గండి రామకృష్ణ జిల్లాసెక్రటరీ నీలకంఠం డివిజన్ అధ్యక్ష కార్యదర్శి ఎ.కె.శివాజి వాల్తేర్ డిపో కార్యదర్శి అర్.వసంత రావు అధ్యక్షులు పి.జి.పతి గాజువాక డిపో సెక్రటరీ పి.శంకర రావు,స్టీల్ సిటీ డిపో సెక్రటరీ జి.సాయిరాం, సింహాచలం డిపో అధ్యక్ష కార్యదర్శులు జె.యస్. యస్.రాజు, నాయుడు మధురవాడ సెక్రటరీ బంగారుబాబు మద్దిలపాలెం అధ్యక్ష కార్యదర్శులు చిన్నా, యం.ఈశ్వర రావు మరియు సి.సి.యస్ బోర్డు మెంబర్లు అధిక సంఖ్యలో కార్మికులు మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన బంగారమ్మ తల్లి అమ్మవారి మహోత్స వాలు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** ఆరిలోవ లో ఘనంగా జరిగిన బంగారమ్మ తల్లి అమ్మవారి మహోత్సవాలు అన్ని విధాలుగా సాహయ సహకారాలు అందించిన ఉపకార్ ట్రస్ట్ అధినేత,తెలుగు దేశం నాయకులు కంచర్ల అచ్యుత రావు గత మూడు రోజులుగా క్రిష్ణపురం , పైన్ఆపిల్ కాలనీ, జేఎన్‌యుఆర్ఎం కాలనీ , దారపాలెంలో బంగరమ్మ తల్లి పండుగ చాలా ఘనంగా జరిగింది ,ఈ వేడుకలకు మొదటి రోజు పైన్ఆపిల్ కాలనీ లో డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కు అచ్యుత రావు గారు విరాళం అందచేశారు , క్రీష్ణాపురం లో డ్యాన్స్ బేబీ డ్యాన్స్ స్పాన్సర్ చేశారు జేఎన్‌యుఆర్ఎం కాలనీ బ్లాక్స్ కు లైటింగ్ మరియు ,సౌండ్ కు ధన సహాయం చేశారు , నాలుగు పూరుల క్రికెట్ టోర్నమెంట్ కి మొత్తం స్పాన్సర్ షిప్ చేశారు ,ఈ రోజు అమ్మవారికి సారి మరియు ప్రసాదం అందచేసి దాతృత్వం లో తన ఔనాత్యన్ని చాటుకున్నారు డా. కంచర్ల అచ్యుత రావు, ఈ వేడుకలలో ట్రస్ట్ ఇన్చార్జి సుధీర్ , నేషనల్ హ్యూమన్ రైట్స్, ఎస్సీ ఎస్టీ సెల్ నేషనల్ ఇన్చార్జి

పారిపల్లి రామారావు ,గ్రామ పెద్దలు జక్కన్న, మారక గాంధీ మాస్టర్, కొండపల్లి పైడిరాజు, పైన్ఆపిల్ కాలనీ సుబ్బారావు, ఎస్ఎస్.నగర్ శ్రీను , మంగరాజు, డేవిడ్,వరం,రాజు, మాధవి, రాధ, సుహాసిని, జేఎన్‌యు ఆర్ఎం కాలనీ త్రినాధ్,రామకృష్ణా పురం భారత్, రాజు ,వైజాగ్ శ్రీను ,అమ్మ సౌండ్స్ చిన్న , కుమార్, ట్రస్ట్ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సమత కళాశాలలో 'ఔషధ మొక్కల ' గురించి అవగాహన సదస్సు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సమత కళాశాల వక్షశాస్త్ర విభాగ ఆధ్వర్యంలో ఔషధ మొక్కలు గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రీన్ క్లైమేట్ టీం సెక్రటరీ శ్రీ.జె.వి రత్నం గారు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ఖాళీగా ఉన్న స్థలాన్ని సద్వినియోగం చేసుకోవడం ఎంతో అవసరమని అపార్ట్మెంట్ కల్చర్ వచ్చిన తర్వాత పూర్తిగా స్థలం లేకుండా పోతుందని అందుకనే అపార్ట్మెంట్లో ఉండేవారు మేడ పైన బాల్కనీ లో ఉన్న స్థలాన్ని ఎలా వినియోగించాలి ఎలా కూరగాయలు ఆకుకూరలు పండించాలో సవివరంగా తెలియజేశారు. అనంతరం కళాశాల డీన్ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్ . విజయ రవీంద్ర గారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఆయుర్వేద వైద్యానికి బాగా డిమాండ్ పెరిగిందని, అందుకు ఈ ఔషధ మొక్కలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు. తర్వాత కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్. జి. శ్రీనివాస రావు గారు మాట్లాడుతూ కళాశాలలో ఔషధ ఉద్యానవనం ఉందని ఈ మొక్కల వలన మా విద్యార్థులకు అధ్యాపకులకు ఎంతో లాభం చేకూరుతుందని తెలియజేశారు. తరువాత ఉద్యానవనంలో కొత్తగా కొన్ని ఔషధ మొక్కలు విద్యార్థులు చే నాటించారు. ఈ కార్యక్రమంలో బి .ఎస్.సి హెచ్. ఓ డి.పద్మజ, వృక్షశాస్త్ర అధ్యాపకురాలు శ్రీమతి. రాజప్రవీణ గారు, ఎన్. ఎస్. ఎస్ పి. ఓ లు డాక్టర్ బి .రాజేష్ కుమార్ గారు, జి రామకృష్ణ గారు వృక్ష శాస్త్ర విద్యార్థులు మరియు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన జగన్నాధుని తిరుగు రథోత్సవం





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శ్రీ జగన్నాథ్ స్వామివారి రథోత్సవం లో భాగంగా స్థానిక గూడ్స్ రోడ్ లో ఉన్న ఇంద్ర జ్యూమ్న హాల్లో కొలువైన శ్రీ సుభద్రా బలబద్ర సమేత శ్రీ జగన్నాథ్ స్వామి వారు నవరాత్రులు పూర్తి చేసుకొని మంగళవారం రధా రోహణ, తిరుగు రథయాత్ర ప్రారంభమైంది. ఉదయం స్వామివారు భక్తులకు కల్కి అవతారంలో దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు బంకుపల్లి సత్యనారాయణ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు, సుభద్రా బలభద్ర జగన్నాథ్ స్వామివారిని రథంపై అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుగు రథయాత్ర ని జనసేన పార్టీ నాయకులు భీమరశెట్టి రాంకీ ప్రారంభించారు. అలాగే ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో రామ్ కి ప్రారంభించారు ప్రారంభించారు. డీఎస్పీ అప్పల రాజు, పట్టణ సీఐ శంకర్రావు ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఈ రథయాత్ర గూడ్స్ రోడ్ నుంచి ప్రారంభమై మల్ల వీధి, గాంధీ బొమ్మ జంక్షన్ పెరుగు బజార్ మెయిన్ రోడ్ నెహ్రూ చౌక జంక్షన్ నుంచి వేల్పుల వీధి, చేపల బజార్ చింతా వారి వీధులకుండా సాగి గవరపాలెం లోనున్న జగన్నాధ స్వామి ఆలయానికి చేరుకుంటుంది.ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ్ కమిటీ చైర్మన్ గ దాడి బుజ్జి (వైభవ్) ఆలయం ఈవో రాజ సులోచన, డైరెక్టర్లు. బొండా రమేష్, అనకాపల్లి మోహన్ రావు, బోడ్డేడ వెంకట చలపతిరావు, కాండ్రేగుల వెంకట వీర అప్పారావు, బుగత కోటేశ్వరరావు, యల్లమల్లి ధనలక్ష్మి, బుద్ద లక్ష్మీ అప్పారావు, శరగడం కృష్ణ టిడిపి జనసేన బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. స్వామి వార తిరిగి రథయాత్ర సందర్భంగా సుభద్రా బలభద సమేత జగన్నాథ్ ని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు.

# 79 వ వార్డుల కార్పొరేటర్ శ్రీనివాస్ పర్యటన



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 79 వ వార్డు పరిధి అగనంపూడి ఏరియాలలో కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ మంగళవారం పర్యటిస్తూ స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అపార్ట్మెంట్లు నిర్మించే బిల్డర్స్ మురిగినీటిని రోడ్డుపై వదిలేసి వాళ్ల వ్యాపారం వాళ్లు చేసుకుంటున్నారని స్థానికుల ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైతే ఆ రకంగా ఉన్నారో వారందరికీ నోటీసులు జారీ చేయమని కమిషనర్ను కలిసి ఈ సమస్య వివరిస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో శానిటరీ సిబ్బంది, నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ప్రాముఖ్యత,ప్రాణ రక్షణ పై అవగాహన



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ వాడకం దాని ప్రాముఖ్యత, ప్రాణ రక్షణ పై భీమిలి లో మంగళవారం అవగాహన కార్యక్రమం జరిగింది. భీమిలి మండల లీగల్ సర్వీస్ కమిటీ మరియు భీమిలి న్యాయవాదుల సంఘము ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో పాల్గొన్న న్యాయవాదులు, సన్ స్కూల్ విద్యార్థులు, డైట్ ఛాత్రోపాధ్యాయులు తదితరులు స్థానిక నూకాలమ్మ దేవాలయం నుండి గంట స్థంభం మీదగా 15 వ మెట్రోపాలిటన్ కోర్ట్ వరకు ర్యాలీ నిర్వహించారు. వారు హెల్మెట్ పెడతావా లేదా యమపురికి వెళ్తావా అని నినాదాలు చేసారు. అనంతరం హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణరక్షణ అంశం పై వక్తలు ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమం లో 15 మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ డి సౌజన్య, న్యాయవాదుల సంఘము అధ్యక్ష, కార్యదర్శులు ఎం వి పార్వతీశం, కె ఎస్ ఎం సుధాకర్, లీగల్ ఎయిడ్ కౌన్సిలర్,సంఘము కోశాధికారి ముమ్మిడిశెట్టి సునీల్, ఏజిపి పాత్రుడు న్యాయవాదులు ఎస్.పి.ఎస్.ఎల్.కె భరద్వాజ్, సూరిబాబు, కనకమహాలక్ష్మి, ఈశ్వరరావు డైట్ ప్రిన్సిపాల్, ట్రాఫిక్ ఎస్ ఐ చిరంజీవి రావు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణావతారంలో జగన్నాథుడు



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): సుభద్ర జగన్నాథ కల్యాణ రథోత్సవాల్లో భాగం గా స్వామి వారు మంగళవారం శ్రీకృష్ణావతారం లో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక ఇంద్రద్యుమ్న మందిరం లో కొలువై ఉన్న సుభద్ర బలభద్ర సహిత జగన్నాథుని దశావాతారాలను పురస్కరించుకొని ఆలయ ట్రస్టీ, ప్రధానార్చకులు రొంపిచర్ల సింగరాచార్యులు నేత్రుత్వం లో ఆలయ అర్చకులు రొంపిచర్ల కృష్ణమాచార్యులు జగన్నాథుని 9 వ అవతారం అయిన శ్రీకృష్ణావతారం లో సర్వాంగ సుందరం గా అలంకరించి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.సాయంత్రం ఆలయ ప్రాంగణం లో శ్రీకృష్ణ అవతార వైశిష్ట్యం పై ఆలయ ప్రధానార్చకులు రొంపిచర్ల సింగరాచార్యులు ఆధ్యాత్మిక ప్రసంగం చేసారు.

## సమత కళాశాలలో మెగా జాబ్ మేళా




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): హెటొరో ఫార్మా ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో స్థానిక సమత కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెటిరో ఫార్మా ఇండస్ట్రీస్ మేనేజర్ రాజు మాట్లాడుతూ ఈ జాబు మేళ వల్ల కెమిస్ట్రీ కోర్స్ మరియు పి.జి. లో కెమిస్ట్రీ కోర్సులు చదువుకున్న నిరుద్యోగ యువకులకు ఉపాధి లభిస్తుందని తెలియజేశారు.ఈ అవకాశం ఇచ్చిన సమత కళాశాల డీన్ & కరస్పాండెంట్ డాక్టర్. ఎస్. విజయ రవీంద్రకి అభినందనలు తెలియజేశారు. తదనంతరం కళాశాల డైరెక్టర్ మరియు ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ జాబ్ మేళా మా కళాశాలలో జరగడం వల్ల కెమిస్ట్రీ విద్యార్థులకు మరియు వివిధ కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులకు, స్థానికులకు ఎంతగానో ఉపయోగపడు తుందన్న ఉద్దేశంతో ఈ జాబ్ మేళా ఏర్పాటు చేశామని, దీనివలన విద్యార్థులకు ఇంటర్వ్యూ అనుభవం కూడా వస్తుందని సూచించారు. ఈ జాబ్ మేళాలో సమత కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ భరత్ కళ్యాణ్ వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలో జగన్ గనులు, అడవులను అడ్డగోలుగా దోచేశాడు: దేవినేని ఉమా



మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమా మరోసారి తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఐదేళ్ల పాలనలో జగన్ గనులు, అడవులను అడ్డగోలుగా దోచేశాడని విమర్శించారు. అడ్డగోలు అక్రమ మైనింగ్ తో వేల కోట్లను దోచుకున్నాడని ఆరోపించారు. రుషికొండపై సైతం విధ్వంసానికి పాల్పడ్డాడని మండిపడ్డారు. స్మగ్లింగ్ లో ప్రపంచానికే జగన్ ఆదర్శంగా నిలిచాడని చెప్పారు. అవినీతి అనకొండల పనిపట్టి ప్రజాధనాన్ని సీఎం చంద్రబాబు కాపాడతారని అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు.

# జిల్లా లోనే ప్రత్యేకత సంతరించుకొన్న చిట్టివలస జిల్లా పరిషత్

### బాలుర ఉన్నత పాఠశాల విద్యాభివృద్ధిలో నిత్యకృషీ వలుడు మురళీ మొహనుడు




భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): ఇంతింతై వటుడంతై అన్నట్లు ఒక సాధారణ స్థితినుండి నేడు జిల్లా లోనే అగ్రస్థానం లో ఉండి ప్రత్యేక స్థానం సంపాదించికొన్నది భీమిలి మండలం లో గల చిట్టివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల.అదిలో కమ్మల పాకల్లో తరగతులు నిర్వహించిన స్థాయిలో ఉన్న పాఠశాల అభివృద్ధి అంతంత మాత్రం గానే ఉండేది. తరువాత కాలనుగతం గా పక్క భవనం తో రూపాంతరం చెందిన ఉన్నత పాఠశాల ఒక స్థాయిలో విద్యార్థులు పెరగడం తో పాఠశాల ఉనికి పైకి తెలిసింది. అయితే 2015 నవంబర్ లో చిట్టివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యునిగా బదిలీ పై వచ్చిన పాట్నూరు మురళీ మోహన్ రావు పాఠశాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించారు. ఉపాధ్యాయులతో మమేకం అయి విద్యార్థులను తన వారుగా భావించి వారిని ఉన్నతులుగా తీర్చి దిద్దడానికి కృషి చేస్తున్నారు. అంకితభావం తో ఎల్లప్పుడూ పాఠశాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించి పాఠశాలకు భీమిలి మండలం లోనే కాకుండా జిల్లా స్థాయిలో కూడా ప్రత్యేక గుర్తింపు రావడానికి ప్రధానోపాధ్యాయులు మురళీ మోహన్ రావు నిరంతరం కృషియే కారణం.

10 వ తరగతి పరీక్ష ఫలితాలు : ప్రధానోపాధ్యాయునిగా బాధ్యతలను స్వీకరించిన తరువాత మురళీ మోహన్ రావు సారధ్యం లో10 వ తరగతి విద్యార్థులు 2015-16 సంవత్సరం లో 124 మందికి 114 కృతార్థులు అయి 92.2 శాతం సాధించారు. 2016-17 లో 89 మందికి గాను 87 మంది కృతార్థులు అయి 97.8శాతం, 2017-18 లో 73(78) మంది తో 93శాతం, 2018-19 లో 84(86) మంది తో 97.7శాతం, 2019-20 లో 91(91) 100 శాతం, 2020-21 లో 95(95) 100శాతం, 2021-22 లో 74(90)మందితో 83.5 శాతం, 2022-23 లో 104(126) మందితో 82.5 శాతం, 2023-24 లో 110(112) మంది తో 89.3 శాతం తో పాఠశాల ఫలితాలను సాధించింది. జిల్లా లోనే ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలను, ప్రధానోపాధ్యాయులను గత ప్రభుత్వం లో విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శిగా విధులు నిర్వర్తించిన ప్రవీణ్ ప్రకాష్ ప్రత్యేకం గా అభినందించారు. అలాగే గత జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున, జిల్లా విద్యాశాకాధికారిణి చంద్రకళ ప్రధానోపాధ్యాయులు మురళీ మోహన్ రావు తో పాటు ఉపాధ్యాయులను విద్యార్థులను ప్రత్యేకం గా అభినందించారు.

**ట్రిపుల్ ఐటీ కి ఎంపికయిన విద్యార్థులు:** 2018-19 లో ఇద్దరు, 2019-20 లో ఒకరు, 2020-21 లో జీరో,2021-22 లో ఇద్దరు, 2022-24 లో ఇద్దరు, 2923- 25 లో ఆరుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీ కి ఎంపికయ్యారంటే అది పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల కృషే కారణం. జాతీయ ప్రతిభ ఆధారిత ఉపకార వేతనాలకు( ఎన్ఎం ఎంఎస్) కూడా పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. 2019-20 లో ఒకరు, 2020-21 లో ఇద్దరు, 2021-22 లో ముగ్గురు, 2022-24 లో అరుగురు, 2023-24 లో ఏకంగా తొమ్మిది మంది ఎంపిక కావడం గమనార్హం.



**పాఠశాల అభివృద్ధిలో నిత్యకృషీ వలుడు మురళీ మొహనుడు** : నిత్యం అంకితభావం, శ్రద్ధ, మంచి క్రమశిక్షణ కలిగిన ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను తన పిల్లలుగా భావించి ఉపాధ్యాయుల సహకారం తో పాఠశాల సమయం అయిన



తరువాత కూడా విద్యార్థులను తమ చదువు పై శ్రద్ధ కనబరిచే లా కృషి చేస్తూ వారిని ఉన్నతులుగా తీర్చి దిద్దడం వారి అంకితభావం కు నిదర్శనం.

**పాఠశాలకు సిబిఎస్ఈ గుర్తింపు** : భీమిలి నియోజకవర్గం లో మూడు మండలాల్లో ఏకైక సిబిఎస్ఈ పాఠశాలగా 2024 విద్యాసంవత్సరం నుండి చిట్టివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుర్తింపు పొందడం విశేషం. పాఠశాల లో రాష్ట్ర పాఠ్య ప్రణాళిక( సిలబస్) తో పాటు కేంద్ర పాఠ్య ప్రణాళిక కూడా ఈ ఏడాది నుండి విద్యార్థులకు బోధించడం వెనుక ఉపాధ్యాయుల సహకారం తో ప్రధానోపాధ్యాయులు పాట్నూరు మురళీ మోహన్ రావు కృషి అభినందనీయం. నిత్యం పాఠశాల అభివృద్ధియే తన ధ్యేయం గా పెట్టుకొని ముందుకు పోతూ పాఠశాల ను అభివృద్ధి దిశలో తీర్చి దిద్దుతున్న ప్రధానోపాధ్యాయులు పాట్నూరు మురళీ మోహన్ రావును విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు తల్లి తండ్రులు, స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు.

## యువత లక్ష్య సాధన దిశగా కృషి చేయాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక చర్చి వీధిలో గల గ్రంథాలయాన్ని సందర్శించారు. గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతీ యువకులతో మాట్లాడారు. ఎంత వరకు పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉన్నవి, ఏ ఏ పోటీ పరీక్షలకు ఏ విధంగా సాధన చేస్తున్నది అడిగి తెలుసుకున్నారు. గ్రూప్ 1తోపాటు ఇతర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నామని విద్యార్థులు కలెక్టర్ కు తెలపగా సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతీ, యువకులు నిరంతర కఠోర సాధన, ఏకాగ్రతతో ఎంచుకున్న లక్ష్య సాధన దిశగా కృషిచేసి ఉత్తమ ఫలితాలను పొందాలని ఆకాంక్షించారు. ఆత్మన్యూనతను విడనాడి విషయ అన్వేషణను అలవారుచు కోవాలన్నారు. క్రమశిక్షణతో కూడిన విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని సూచించారు. తనవంతుగా గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకొని అవకాశాలను అందిపుచ్చుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సహాయ లైబ్రేరియన్ దుర్గా ప్రసాద్, యువతీ, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ కనకదుర్గమాంబ ఆశీస్సులు నగర ప్రజలపై ఉండాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీశ్రీశ్రీ కనక దుర్గమాంబ అమ్మవారి ఆశీస్సులు నగర ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దంపతులు పేర్కొన్నారు. మంగళవారం మేయర్ దంపతులు ఇసుకతోట హైవే పక్కన ఉన్న శ్రీశ్రీశ్రీ కనక దుర్గమాంబ అమ్మవారి పండుగ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా మేయర్ దంపతులు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు నగర ప్రజలపై ఉండాలని నగరాభివృద్ధి జరగాలని కోరుకున్నట్లు తెలిపారు. కనకదుర్గమాంబ పండుగ మహోత్సవం సందర్భంగా ఆమెకు ప్రత్యేక పూజలు చేశామని అలాగే మేళ తాళాలతో పంచామృతాభిషేకం సహస్రనామ కుంకుమాభిషేకం ఎంతో మహోత్సవంగా ఈ పండుగ జరిగిందని మేయర్ దంపతులు పేర్కొన్నారు. అలాగే 17వ తేదీ బుధవారం ఉదయం 9:30 నుండి 108 కలశాలతో అమ్మవారికి జలాభిషేకం అంగరంగ వైభవంగా మహిళలు చేయబడినని తెలిపారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## డైట్ కళాశాలలో ప్రాంగణ నియామకాలు




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్) అటానమస్ కళాశాలలో ఎక్స్పోనెంటైల్ ఏ వన్ మల్టీ నేషనల్ కంపెనీ వారు ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. ఈ ప్రాంగణ నియామకాలకు కంపెనీ హెచ్ ఆర్ డైరెక్టర్ ముకేశ్ , కంపెనీ హెచ్.ఆర్ లు జాస్మిన్ , శ్రియా విచ్చేసారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ రానున్న రోజులలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ పాత్ర ఎక్కువగా ఉంటుందని దానికి అనుగుణంగా అటువంటి కంపెనీలను ప్రాంగణ నియామకాలకు ఆహ్వానిస్తున్నామని తద్వారా విద్యార్థులకు భవిష్యత్తు అద్భుతంగా ఉండబోతాదని తెలియజేసారు. కంపెనీ హెచ్.ఆర్ డైరెక్టర్ ముకేశ్ మాట్లాడుతూ తమ కంపెనీ అమెరికాలో టాప్ 10 ఆర్గనైజషన్స్ కి ప్రాజెక్ట్ చేస్తున్నామని, తమ కంపెనీ ఫ్రెషర్స్ కి చాలా మంచి పునాది అని తమ టెక్నాలజీ ద్వారా మూడు సంవత్సరాల తరువాత 30 నుండి 50 లక్షల ప్యాకేజ పొందగలుగుతారని తెలిపారు . ఈ ప్రాంగణ నియామకాలు లాజికల్ టెస్ట్, టెక్నికల్ టెస్ట్ మరియు పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా జరుగుతాయని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్ వైకుంఠరావు మాట్లాడుతూ డైట్ కళాశాలలో విద్యార్థులకు టెక్నికల్ విద్య లో అధునిక స్థాయి కి అనుగుణంగా ఉందని అందుకే ఐఐటీ, ఎన్ఐటీ నుండి మాత్రమే ప్రాంగణ నియామకాలు నిర్వహించే కంపెనీలు డైట్ కు వస్తున్నాయని తెలియజేసారు. ఈ ప్రాంగణ నియామకాలలో మొత్తం 152 మంది విద్యార్థులు పాల్గొనగా 49 మంది షార్ట్ లిస్ట్ చేయబడ్డారు. ఈ కార్యక్రమంలో , వైస్ ప్రిన్సిపాల్ డా. కే. దుర్గ శ్యాం ప్రసాద్, డీన్ అడ్మినిస్ట్రేషన్ డా. ఈశ్వరరావు, అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణ నాగ్, ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ ఆఫీసర్ హేమంత్ కుమార్, కళాశాల విభాగాధిపతులు ,ప్లేసెమెంట్ కోఆర్డినేటర్స్, డైట్ స్టూడెంట్ వాలంటీర్స్ , ఆఖరి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడుతొలి ఏకాదశి

హిందువుల తొలి పండుగ తొలి ఏకాదశి. ఈ పర్వదినంతోనే మన పండగలు మొదలవుతాయి. వరసగా వినాయక చవితి, దసరా, దీపావళి, సంక్రాంతి పండగలు వస్తాయి. హైందవ సంస్కృతిలో తొలి ఏకాదశికి విశేష స్థానముంది. దీన్ని 'శయనైకాదశి' అని, 'హరి వాసరం', 'పేలాల పండగ' అని కూడా పిలుస్తారు.

ఒక ఏడాదిలో 24 ఏకాదశుల్లో వస్తాయి. వీటిలో ఆషాఢ శుద్ధ ఏకాదశిని 'తొలి ఏకాదశిగా'గా పిలుస్తారు. పురాణాల ప్రకారం.. శ్రీమహావిష్ణువు క్షీరసాగరంలో శేషతల్పంపై నాలుగు నెలల పాటు శయనిస్తాడు. అక్టోబర్ లేదా నవంబర్ నెలల్లో వచ్చే ప్రబోధినీ ఏకాదశి ఆయన తిరిగి మేల్కొంటాడు.

ఈ నాలుగు నెలల్ని చాతుర్మాసాలుగా వ్యవహరిస్తారు. తొలి ఏకాదశి నుంచి 4 నెలల పాటు చాతుర్మాసదీక్షను ఆచరిస్తారు. ఈ నాలుగు నెలలు స్వామివారు పాతాళ లోకంలో బలి చక్రవర్తి వద్ద ఉండి కార్తీక పౌర్ణమి నాడు తిరిగి వస్తాడని పురాణగాథ ఒకటి ప్రాచుర్యంలో ఉంది.

పూజకు పూజ.. ఆరోగ్యానికి ఆరోగ్యం

ఉత్తరాయణంలో కంటే దక్షిణాయనంలో పర్వదినాలు ఎక్కువగా వస్తాయి. వాతావరణంలో మార్పులు అధికంగా సంభవించే కాలం కూడా ఇదే. కాబట్టి ఈ కాలంలో ఆరోగ్య పరిరక్షణా నియమాలు ఆచరించాలి. అందువల్ల ఈ



కాలంలో పెద్దలు వ్రతాలు, పూజలు ఆచరించాలని నిర్దేశించారు. అంటే తొలి ఏకాదశి ఉపవాస దీక్ష ఆరోగ్య పరంగానూ మనకు మేలు చేస్తుందన్నమాట.

**ఏకాదశి తిథి:**

కృతయుగంలో మురాసురుడనే రాక్షసుడు.. బ్రహ్మ వరంతో దేవతలను, రుషులను హింసించాడని మరో కథ ప్రాచుర్యంలో ఉంది. ఆ రాక్షసుడితో శ్రీమహావిష్ణువు వెయ్యేళ్లు పోరాడి, అలసిపోయి ఓ గుహలో విశ్రాంతి తీసుకుంటుండగా.. శ్రీహరి శరీరం నుంచి ఓ కన్య ఆవిర్భవించి, ఆ రాక్షసుణ్ని అంతం చేసిందట. ఇందుకు సంతోషించిన శ్రీమహావిష్ణువు ఆ కన్యను వరం కోరుకోమనగా.. తాను విష్ణుప్రియగా లోకం చేత పూజలు అందుకోవాలని కోరుకుందట.

నాటి నుంచి ఆమె 'ఏకాదశి' తిథిగా వ్యవహారంలోకి వచ్చింది. అప్పటి నుంచి సాధువులు, భక్తులు 'ఏకాదశి' వ్రతం ఆచరించి విష్ణుసాయుజ్యం పొందినట్లుగా పురాణాలు చెబుతున్నాయి. అంబరీషుడు, మాంధాత, తదితర పురాణ పురుషులు ఏకాదశి వ్రతాన్ని ఆచరించినట్లు రుషులు చెబుతారు.

**ఏకాదశి పర్వదినాన ఏం చేయాలి?**

ఏకాదశి రోజున ఉపవాసం ఉండాలి. ఆ రోజు రాత్రంతా జాగరణ చేయాలి. ఈ సమయంలో విష్ణుసహస్రనామ పారాయణ, విష్ణుమూర్తికి సంబంధించిన భాగవతాన్ని చదువుకోవడం లాంటివి చేయాలి. మరుసటి రోజైన ద్వాదశి నాడు సమీపంలోని దేవాలయానికి వెళ్లి ఉపవాస దీక్షను విరమించాలి. తొలి ఏకాదశి రోజున ఆవులను పూజిస్తే విశేష ఫలితాలు కలుగుతాయని చెబుతారు.

**పేలాల పిండి వెనుక ఆరోగ్య రహస్యం ఇదే..**

తొలి ఏకాదశి నాడు పేలాల పిండిని తప్పక తినాలని పెద్దలు చెబుతారు. పేలాలు పితృదేవతలకు ఎంతో ఇష్టమైనవి. అంతేకాకుండా మనకు జన్మనిచ్చిన పూర్వీకులను పండగ రోజున గుర్తు చేసుకోవడం మన బాధ్యత.

వాతావరణ పరిస్థితుల్లో మార్పు వచ్చే కాలం కాబట్టి మన శరీరం ఆరోగ్యపరంగా అనేక మార్పులకు లోనవుతుంది. గ్రీష్మ రుతువు ముగిసిన తర్వాత వర్ష రుతువు ప్రారంభమయ్యే కాలంలో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోతాయి. ఈ సమయంలో శరీరానికి పేలాల పిండి వేడిని కలగజేస్తుంది. అందువల్ల ఈ రోజున ఆలయాల్లో, ఇళ్లలో పేలాల పిండిని ప్రసాదంగా పంచడం ఆనవాయితీగా వస్తోంది.

# సినిమా



## పుష్ప 2 షూటింగ్.. ఇంకా ఎంత బ్యాలెన్స్ ఉంది?



టాలీవుడ్‌లో సుదీర్ఘకాలం షూటింగ్ జరుపుకుంటున్న సినిమాగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప ది రూల్ మూవీ నిలవబోతోంది. మూడేళ్ల నుంచి ఈ సినిమా షూటింగ్ నడుస్తోంది. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ తన పర్ఫెక్షన్‌తో బెస్ట్ అవుట్ పుట్ తీసుకురావడం కోసం ఎక్కువ టైం తీసుకుంటున్నారు. ఈ కారణంగానే సినిమా షూటింగ్ చాలా ఆలస్యం అవుతోంది. అల్లు అర్జున్ కూడా పుష్ప సినిమాకి నేషనల్ అవార్డు రావడంతో దానికి సీక్వెల్ గా తెరకెక్కుతున్న పుష్ప ది రూల్ మూవీ పైన చాలా ఎఫర్ట్ పెట్టారు. ఈ సీక్వెల్ తో కచ్చితంగా 1000 కోట్ల కలెక్షన్స్ ని అందుకోవాలని టార్గెట్ పెట్టుకున్నారు. ఆగస్టు 15న ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తామని గతంలో ప్రకటించారు. అయితే షూటింగ్ ఇంకా కంప్లీట్ కాకపోవడంతో మూవీ రిలీజ్ డిసెంబర్ 6 కి వాయిదా వేశారు. దీంతో కావలసినంత టైం దొరకడం వలన షెడ్యూల్ షెడ్యూల్ కి గ్యాప్ తీసుకొని షూటింగ్ చేస్తున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ఓ వైపు సుకుమార్ చేస్తూనే మరో వైపు షూటింగ్ కూడా పూర్తి చేయడంపై దృష్టి పెట్టారు. తాజాగా అల్లు అర్జున్ ఫ్యామిలీ వెకేషన్స్ కి వెళ్లి తిరిగి ఇండియా వచ్చారు. దీంతో మళ్ళీ కొద్ది రోజులు షూటింగ్ మొదలు పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నారంట. ఇంకా ఈ మూవీ 35 రోజుల షూటింగ్ షెడ్యూల్ పెండింగ్ ఉందంట. ప్రస్తుతానికి అయితే షూటింగ్ బ్రేక్ లో ఉందనే టాక్ వినిపిస్తోంది. సుకుమార్ అయితే ప్రాణం పెట్టి ఈ సినిమా మీద వర్క్ చేస్తున్నాడు. అస్సలు విరామం కూడా తీసుకోవడం లేదంట. దర్శకుడిగా నెక్స్ లెవల్ కి పుష్ప ది రూల్ మూవీతో సుకుమార్ వెళ్లాలని అనుకుంటున్నారు. అందుకే డెడికేషన్ తో వర్క్ చేస్తున్నట్లు టాక్. ఇదిలా ఉంటే ఈ సినిమాలో కూడా పుష్పలో ఉన్న ఊ అంటావా తరహాలో అదిరిపోయే ఐటెం సాంగ్ ఉందంట. అయితే ఆ సాంగ్ లో డాన్స్ చేయడం కోసం ఐటెం గర్ల్ ఎంపిక ఇంకా జరగలేదని తెలుస్తోంది. జాన్వీ కపూర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అయితే రెమ్యునరేషన్ దగ్గర హోల్డ్ అయ్యింది. అంతకంటే తక్కువ రెమ్యునరేషన్ లో బెస్ట్ ఛాయస్ ఇవరైనా ఉన్నారా అని సుకుమార్ టీమ్ చూస్తున్నారంట. అలాగే కీలకమైన యాక్షన్ సన్నివేశాలు కూడా తెరకెక్కించాల్సి ఉందనే మాట వినిపిస్తోంది. మోస్ట్ అవైటెడ్ మూవీగా ఈ సినిమా పాన్ ఇండియా లెవల్ లో తెరకెక్కుతోంది. ముఖ్యంగా నార్త్ ఇండియన్ మార్కెట్ లో పుష్ప ది రూల్ సినిమాకి ఎక్కువ డిమాండ్ ఉంది.

## త్రిష.. ఇంకాస్త సన్నగా..



నాలుగు పదుల వయసులో యంగ్ హీరోయిన్లకు గట్టి పోటీనిస్తూ దూసుకుపోతోంది సీనియర్ బ్యూటీ త్రిష. వయసు అనే పదం.. పక్కన పెట్టేసి తన అందం చందాలతో రెండు దశాబ్దాలకు పైగా సినీ ప్రియులను అలరిస్తోంది. ఇప్పటికే అదే ఫామ్ ను కొనసాగిస్తోంది. మధ్యలో కొన్నాళ్లపాటు ఆమె కెరీర్ కాస్త నత్త నడకన నడిచినా.. ఇప్పుడు మళ్లీ సూపర్ ఫామ్ లోకి వచ్చేసింది. వరుసగా స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూ బిజీగా గడుపుతోంది. మణిరత్నం తెరకెక్కించిన పొన్నియన్ సెల్వన్ సిరీస్ చిత్రాలతోపాటు స్టార్ హీరో విజయ్ దళపతి లియో మూవీ తర్వాత త్రిషకు వరుస ఆఫర్లు దక్కుతున్నాయి. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవితో కలిసి విశ్వంభర మూవీలో యాక్ట్ చేస్తోంది. తమిళ స్టార్ హీరో అజిత్ విడాముయరాచి సినిమాలో నటిస్తోంది. కమల్ హాసన్ - మణిరత్నం కాంబోలో వస్తున్న యాక్షన్ డ్రామా థగ్ లైఫ్ లో కూడా త్రిష భాగమైంది. విజయ్ గోట్ మూవీలో క్యామియో రోల్ చేస్తోంది. అలా అటు తమిళంలో.. ఇటు తెలుగులో అనేక సినిమాల్లో నటిస్తోంది త్రిష. వరుస షూటింగ్స్ లో పాల్గొంటూ బిజీ బిజీగా గడుపుతోంది. విదేశాల్లో షూటింగ్స్ జరుగుతుంటే అక్కడికి వెళ్లి.. మళ్లీ ఇండియా వస్తోంది. అయితే తాజాగా త్రిష.. సోషల్ మీడియాలో అదిరిపోయే పిక్ ను షేర్ చేసింది. మిర్రర్ సెల్ఫీని ఎక్స్ లో పోస్ట్ చేసింది. ఆ ఫోటోకు ఉకియో అని క్యాప్షన్ ఇచ్చింది. దీంతో దాని అర్థమేంటో తెలుసుకోవడానికి నెటిజన్లు తెగ ట్రై చేస్తున్నారు. ఉకియో అనేది జపనీస్ వర్డ్. జపనీస్ లో ఉకియో అంటే తేలియాడే ప్రపంచం (ఫ్లోటింగ్ వరల్డ్) అని అర్థమని తెలుస్తోంది. అయితే త్రిష తాను జపాన్‌లో ఉన్నానని ఇన్ డైరెక్ట్ గా ఫ్యాన్స్ కు చెప్పిందన్నమాట. సినిమా షూటింగ్ కోసం వెళ్లిందా లేక పర్సనల్ ట్రిప్పా అనేది తెలియాల్సి ఉంది. అయితే పిక్ లో త్రిష బ్యూటిఫుల్ గా కనిపిస్తోంది. అమ్మడు చాలా సన్నమైందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఎవర్ గ్రీన్ బ్యూటీ అంటూ కొనియాడుతున్నారు. యంగ్ హీరోయిన్లకు మించిన అందంతో ఫిదా చేస్తుందని చెబుతున్నారు. వయసు అనేది.. త్రిషకు ఆఫ్టరాల్ అని అంటున్నారు. చెన్నై చంద్రం నయా సెల్ఫీపై లైకుల వర్షం కురిపిస్తున్నారు. పిక్ పోస్ట్ చేసిన కొన్ని క్షణాల్లోనే భారీ లైక్స్ వచ్చేశాయి. మొత్తానికి త్రిష.. సౌత్ సినీ ఇండస్ట్రీలో ఓ రేంజ్ లో రానిస్తోంది. మరి వరుస సినిమాలతో సీనియర్ బ్యూటీ ఎలాంటి హిట్లు అందుకుంటుందో చూడాలి.

## డబుల్ ఇస్మార్ట్.. ఇది మంచి బేరమే..



టాలీవుడ్ ఉస్తాద్ రామ్ పోతినేని తెలుగులో టైర్ 2 హీరోలలో ఒకడిగా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ సొంతం చేసుకున్నాడు. సెలక్టివ్ గా కథలు ఎంచుకుంటూ మార్కెట్ ని పెంచుకునే ప్రయత్నం రామ్ చేస్తున్నాడు. దీనికోసం గత కొంతకాలం నుంచి రెగ్యులర్ గా మాస్ యాక్షన్ కథలకి పెద్దపీట వేస్తున్నాడు. హిట్ ఫ్లాప్ తో సంబంధం లేకుండా రామ్ పోతినేని సినిమాలకి టాలీవుడ్ లో మంచి మార్కెట్ ఉంది. పూరి జగన్నాథ్, రామ్ పోతినేని కాంబినేషన్ లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ ఎంత పెద్ద హిట్ అయ్యిందో అందరికి తెలిసిందే. రామ్ కెరియర్ లోనే హైయెస్ట్ కలెక్షన్స్ ని ఆ మూవీ అందుకుంది. ఇస్మార్ట్ శంకర్ కి సీక్వెల్ గా డబుల్ ఇస్మార్ట్ చిత్రాన్ని పూరి జగన్నాథ్ తెరకెక్కించారు. ఇస్మార్ట్ శంకర్ కేవలం తెలుగుకి పరిమితం అయితే డబుల్ ఇస్మార్ట్ చిత్రాన్ని పూరి జగన్నాథ్ పాన్ ఇండియా లెవల్ లో ఐదు భాషలలో రిలీజ్ చేయబోతున్నారు. ఇస్మార్ట్ శంకర్ కి మించి పవర్ ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్ తో, అదిరిపోయే ఇంటరెస్టింగ్ ట్విస్ట్ లతో డబుల్ ఇస్మార్ట్ చిత్రాన్ని పూరి జగన్నాథ్ రెడీ చేసినట్లు తెలుస్తోంది. పూరి కనెక్ట్స్ బ్యానర్ పై ఛార్మి కౌర్, పూరి జగన్నాథ్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. 40 కోట్లకి పైగా బడ్జెట్ తో డబుల్ ఇస్మార్ట్ శంకర్ తెరకెక్కింది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ పవర్ ఫుల్ ప్రతినాయకుడిగా టాలీవుడ్ కి ఎంట్రీ ఇస్తున్నారు. ఆగష్టు 15న వరల్డ్ వైడ్ గా డబుల్ ఇస్మార్ట్ మూవీ థియేటర్స్ లోకి రాబోతోంది. ఈ మూవీ నుంచి సాంగ్స్ ఇప్పటికే ప్రేక్షకుల ముందుకి వచ్చాయి. మణిశర్మ డబుల్ ఇస్మార్ట్ శంకర్ కి సంగీతం అందిస్తున్నారు. తనదైన మాస్ బీట్స్ తో మణిశర్మ మరోసారి తన పవర్ ని డబుల్ ఇస్మార్ట్ తో చూపించారు. ఈ సినిమా బిజినెస్ పై పూరి టీమ్ ఫోకస్ చేసింది. ఈ నేపథ్యంలో డబుల్ ఇస్మార్ట్ వరల్డ్ వైడ్ థీయాట్రికల్ రైట్స్ ని హోల్ అండ్ సోల్ గా ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్స్ వారు కొనుగోలు చేసారంట. ఏకంగా 60 కోట్ల డీల్ తో ప్రైమ్ షో నిరంజన్ రెడ్డి ఈ సినిమా వరల్డ్ వైడ్ థీయాట్రికల్ రైట్స్ ని సొంతం చేసుకోవడం విశేషం. రామ్ పోతినేని కెరియర్ లోనే ఇది హైయెస్ట్ బిజినెస్ డీల్ అని చెప్పొచ్చు. ఇస్మార్ట్ శంకర్ బ్లాక్ బస్టర్ కావడంతో ఆ సినిమా బజ్ డబుల్ ఇస్మార్ట్ పై హైప్ క్రియేట్ చేసింది. ఈ సినిమాలో రామ్ క్యారెక్టరైజేషన్ మరోసారి ప్రేక్షకులని మెస్మరైజ్ చేయడం గ్యారెంటీ అనే మాట వినిపిస్తోంది. పూరి టీమ్ ఈ సినిమాపై చాలా కాన్ఫిడెంట్ గా ఉంది. ట్రైలర్ తో సినిమాపై ఎక్స్ పెక్టేషన్స్ అమాంతం పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. పూరి జగన్నాథ్ మార్క్ డైలాగ్స్ మరోసారి ఈ సినిమాతో యూత్ కి కనెక్ట్ కావడం గ్యారెంటీ అనే మాట వినిపిస్తోంది.

## కల్కి.. ఆ ఒక్క మల్టీప్లెక్స్ లోనే 5 కోట్లు..



వరల్డ్ వైడ్‌గా తెలుగు సినిమా స్థాయిని మరోసారి అందరికి తెలిసేలా చేసింది కల్కి 2898 ఏడీ మూవీ. మన దర్శకులు కూడా హాలీవుడ్ రేంజ్ కథలని విజువల్ స్పెక్టక్యులర్ గా సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరించగలరని ఈ సినిమాతో ప్రూవ్ అయ్యింది. బాహుబలి 2 సినిమా ఇండియన్ సినిమా స్టాండర్డ్స్ గురించి వరల్డ్ వైడ్ గా అందరికి తెలిసేలా చేసింది. ఆర్ఆర్ఆర్ మూవీ ఆస్కార్ బరిలో పోటీ పడి హాలీవుడ్ దర్శకుల దృష్టిని ఆకర్షించింది. ఇప్పుడు కల్కి 2898ఏడీ మూవీ వరల్డ్ వైడ్ గా వండర్స్ క్రియేట్ చేస్తోంది. ఇంగ్లీష్ వెర్షన్ కూడా రిలీజ్ చేయడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. అయితే అది డైరెక్ట్ ఓటీటీలో ఉంటుందా లేదంటే థియేటర్స్ రిలీజ్ చేస్తారా అనేది క్లారిటీ లేదు. చైనీస్ భాషలో కూడా కల్కి2898 ఏడీని రిలీజ్ చేయనున్నారు. కచ్చితంగా ఈ సినిమా హాలీవుడ్ లెవల్ లో సౌండ్ క్రియేట్ చేయడం గ్యారెంటీ అనే మాట వినిపిస్తోంది. మన మైథాలజీకి సైన్స్ ఫిక్షన్ జోడించి నాగ్ అశ్విన్ తెరపై అద్భుత ప్రపంచాన్ని ఆవిష్కరించారు. అందుకే ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. ఇప్పటికే ఈ మూవీ 1000 కోట్ల కలెక్షన్స్ ని వరల్డ్ వైడ్ గా క్రాస్ చేసింది. నార్త్ అమెరికాలో 18 మిలియన్ డాలర్స్ కలెక్షన్స్ దాటినట్లు తెలుస్తోంది. హిందీ వెర్షన్ కూడా 300 కోట్ల దిశగా అడుగులు వేస్తోంది. ఇలా రిలీజ్ అయిన అన్ని భాషలలో కల్కికి అపూర్వ ఆదరణ లభిస్తోంది. ఇకపోతే ఈ సినిమా హైదరాబాద్ లోని ప్రసాద్ మల్టీప్లెక్స్ లో రికార్డ్ క్రియేట్ చేసింది. 18 రోజుల్లో ఈ ఒక్క మల్టీప్లెక్స్ లోనే 4.8 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసింది. మొత్తం 400 షోలు ఇప్పటి వరకు పడ్డాయి. అలాగే 1.2 లక్షల మంది ప్రేక్షకులు ఈ సినిమాని ప్రసాద్ మల్టీప్లెక్స్ లో ఇంత వరకు వీక్షించారంట. ఒక్క ప్రసాద్ లోనే 5 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ కి చేరువగా కల్కి మూవీ ఉంది. ఇప్పటికి డీసెంట్ వసూళ్లు వస్తూ ఉండటంతో లాంగ్ రన్ లో ప్రసాద్ మల్టీప్లెక్స్ లో హైయెస్ట్ కలెక్షన్స్ మూవీగా కల్కి 2898ఏడీ నిలుస్తుందని అంచనా వేస్తున్నారు. ఇదంతా కేవలం కల్కి మూవీ కంటెంట్ లో ఉన్న దమ్ము, ప్రభాస్ మాస్ ఇమేజ్, నాగ్ అశ్విన్ విజువలైజేషన్ తో సాధ్యం అయ్యిందని చెప్పొచ్చు. అలాగే అమితాబ్ బచ్చన్ చాలా ఏళ్ళ తర్వాత పవర్ ఫుల్ క్యారెక్టర్ ని ఈ చిత్రంలో చేశారు. దీపికా పదుకునే కూడా బెస్ట్ పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకుంది. ఓవరాల్ గా అన్ని క్రాఫ్ట్ నుంచి బెస్ట్ అవుట్ ఫుట్ వస్తే ఆడియన్స్ ఎలాంటి రిజల్ట్ ఇస్తారనేది కల్కి మూవీతో రుజువైంది.

## శ్రద్ధ మిర్రర్ సెల్ఫీ సూపర్



2008 సంవత్సరంలో సిద్దు ఫ్రమ్ సికాకులం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రద్ధా దాస్ అప్పటి నుంచి ఇప్పటి వరకు ఇండస్ట్రీలో కొనసాగుతూనే ఉంది. దాదాపు 15 ఏళ్లుగా ఇండస్ట్రీలో ఈ అమ్మడు సాగించిన జర్నీ ఎంతో మందికి ఆదర్శంగా చెప్పుకోవచ్చు. ఆఫర్లు రావడం లేదని, వచ్చిన ఆఫర్లు సక్సెస్ అవ్వలేదని చింతించకుండా శ్రద్ధ దాస్ తన పని తాను చేసుకుంటూ వెళ్తుంది. కేవలం తెలుగు సినిమాల్లో మాత్రమే కాకుండా మలయాళం, హిందీ, బెంగాలీ మరియు కన్నడ సినిమాల్లో నటించిన ఈ అమ్మడు వెబ్ సిరీస్‌లు కూడా చేయడం ద్వారా మరింత గుర్తింపు దక్కించుకుంది. స్టార్ హీరోలతో సినిమాలు చేసే అవకాశం రాని హీరోయిన్స్ ఎక్కువ కాలం ఇండస్ట్రీలో మనుగడ సాగించడం కష్టం. అయితే ఆ విషయంలో శ్రద్ధా దాస్ కి మినహాయింపు ఇవ్వొచ్చు. ఎంపిక చేసుకునే పాత్రలు మరియు ప్రత్యేక పాటల వల్ల ఇన్నాళ్లు అయినా ఇండస్ట్రీలో కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసే అందాల ఆరబోత ఫోటోలు మరియు వీడియోలు రెగ్యులర్‌గా వైరల్ అవుతూ ఉంటాయి. ప్రస్తుతం నెట్టింట ఈ అమ్మడు షేర్ చేసిన సెల్ఫీలు వైరల్ అవుతున్నాయి. మిర్రర్ సెల్ఫీలు చాలా ప్రత్యేకంగా ఉంటాయి, బాగుంటాయి అంటూ తన ఇన్‌స్టాలో షేర్ చేసింది. విభిన్న రకాల మిర్రర్ సెల్ఫీలను షేర్ చేయడం ద్వారా మరోసారి తన అందాల ఆరబోతతో కుర్రకారును ఉక్కిరిబిక్కిరి చేసింది. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం అయినా ఇండస్ట్రీ లో మాత్రం రావాల్సినంత గుర్తింపు, స్టార్ డమ్ రాలేదు అనేది ఫ్యాన్స్ మాట.

# జిల్లా సర్వజన ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు



**విజయనగరం:** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. ఈ ఆసుపత్రి ద్వారా రోగులకు అందుతున్న సేవలను మరింత మెరుగు పర్చాలని, అదనపు సౌకర్యాలు కల్పించాలని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నిర్ణయించింది. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిజిహెచ్ అభివృద్ధి కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. జిల్లా సర్వజన ఆసుపత్రి, ఘోషా ఆసుపత్రుల్లోని సమస్యలు, అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను, విజయనగరం ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు కమిటీ ముందు ఉంచారు. వీటిపై చర్చించి, ఆసుపత్రి అభివృద్ధికి పలు నిర్ణయాలు తీసుకున్నారు.

సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ, ఇటీవల మరమ్మతుకు గురైన ఎంఆర్ఐ స్కానింగ్ మిషన్ సిద్దమై రోగులకు అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో కొత్తగా మరో బోరు వేయడానికి జిల్లా కలెక్టర్ నిధులను మంజూరు చేస్తూ, వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి కొత్తగా రెండు మరుగుదొడ్ల సముదాయాలను మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. సోలార్ పవర్ యూనిట్ సామర్థ్యాన్ని 150 నుంచి 300 కిలోవాట్లకు పెంచడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరతను అధిగమించేందుకు, వార్డు సచివాలయాల నుంచి ఐదుగురు ఇంజనీరింగ్ అసిస్టెంట్లను డిప్యుటేషన్‌పై తక్షణమే పంపించాలని మున్సిపల్ కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో అదనంగా 6 కెవి ఆక్సీజన్ ట్యాంకును ఏర్పాటు చేసి, మొత్తం 257 పడకలకూ పైప్‌లైన్ వేయాలని నిర్ణయించారు. సుమారు 2.5లక్షల వ్యయంతో 20 స్ట్రెచర్‌లు కొనుగోలు చేయాలని నిర్ణయించారు. ఈ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఘోషాసుపత్రిలో ఎంపి నిధులు రూ.31లక్షలతో కొత్తగా భారీ లిఫ్టును ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. ఇక్కడి రక్తనిల్వ కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని, సామర్థ్యాన్ని పెంచాలని నిర్ణయించారు. ఫార్మసీ విభాగంలో కొత్తగా ఫ్రిజ్, ఎసి సదుపాయం కల్పించడానికి నిర్ణయించారు.పే వార్డుల్లోని ఛార్జీలను పెంచాలని అధికారులు ప్రతిపాదించగా, ఎంఎల్ఏ అదితి కోరిక మేరకు ఈ ప్రతిపాదనను తిరస్కరించారు. రెండు ఆసుపత్రుల్లో ద్విచక్ర వాహనాల పార్కింగ్, కేంటిన్, రిటైల్ మెడికల్ షాప్ నిర్వహణకు టెండర్లు పిలవాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన బలవర్ధక ఆహార పదార్థాలను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రెండు ఆసుప్రతుల్లో వైద్యులు, సిబ్బందినీ తమ అనుమతి లేకుండా బదిలీ చేయవద్దని కలెక్టర్ ఆదేశించారు. దాదాపు రూ.80లక్షలతో సర్వజన ఆసుపత్రి మరమ్మతుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. జిజిహెచ్‌ను మహారాజా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిగా పేరు మార్చేందుకు, ఆసుపత్రి ఆవరణలో డాక్టర్ పివిజిరాజు విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి సభ్యులు ప్రతిపాదించగా, ఈ ప్రతిపాదనలను ఆమోదం కోసం ప్రభుత్వానికి పంపించాలని నిర్ణయించారు.

ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, ఘోషా ఆసుపత్రిలో లిఫ్ట్ ఏర్పాటు చేయడానికి ఎంపి నిధులనుంచి రూ.31 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆసుపత్రి ప్రాంగణంలో పివిజి రాజు విగ్రహం ఏర్పాటుకు తన సొంత నిధులను వెచ్చించేందుకు ముందుకు వచ్చారు. తమది ప్రజాప్రభుత్వమని, ప్రజల సంక్షేమమే తమకు ముఖ్యమని ఎంపి పేర్కొన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి, ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని ఎంపి కోరారు.

సమావేశంలో డిఆర్‌ఓ ఎం.సుమబాల, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అప్పలనాయుడు, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఎస్.భాస్కరరావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ గౌరీ శంకర్, మున్సిపల్ కమిషనర్ ఎం.మల్లయ్యనాయుడు, వైద్యకళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత, కమిటీ సభ్యులు డాక్టర్ విఎస్ ప్రసాద్ తదితరులు, అధికారులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న చంద్రన్న

## అమలుపరిచిన చోడవరం ఎమ్మెల్యే కే.ఎస్.న్



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించిన విషయం తెలిసినదే మన ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం నిత్యావసర సరుకుల ధరల నియంత్రణ అమలు చేశారు ఈ సందర్భంగా చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎం ఎస్ రాజు మంగళవారం ఉదయం నిత్యావసర సరుకులు ధరలు నియంత్రించే విధంగా అమలు చేసి నిత్యవసర సరుకులు చోడవరంలో ఉప్పల అమ్మనశెట్టి, ఉప్పల వెంకటేశ్వరరావు, సున్న గోపాలం షాపులలో ప్రజలకు అంద జేశారు. ప్రతి కుటుంబానికి నిత్యావసర సరుకులు చాలా కీలకమని తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల లోపే మన ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశారు మెగా డీఎస్సీ ఉచిత ఇసుక అమలుపరిచారు అలాగే అవ్వ తాతలకు 4,000 పెన్షన్ పెంచిన మూడు వేల రూపాయలతో కలిపి 7000 రూపాయలు అమలు చేయడం వంటి ఘనతలు చంద్రబాబుకే సాధ్యమని ఈ సందర్భంగా గుర్తు చేశారు మిగిలిన పథకాలు కూడా తొందరలోనే అమలు చేస్తారని తెలిపారు రానున్న రోజులలో ఆంధ్రప్రదేశ్ ప్రపంచ పటంలో కనపడే విధంగా చర్యలు తీసుకుంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు పసుమర్తి వెంకట్, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, మాజీ ఎంపీపీ వెంకట సత్యనారాయణ (పెదబాబు), మాజీ కో ఆప్షన్ మెంబర్ జోసఫ్ (శ్రీరామమూర్తి), పప్పు శ్రీనివాస్, ద్వారపురెడ్డి శ్రీనివాస్, బాలి బోయిన దేవుళ్ళు, చోడవరం ఎంపీటీసీ రామలక్ష్మి నాయుడు, పంచాయతీ వార్డు సభ్యులు టి శ్రీనివాస్ (మెంబర్ శ్రీను), నేమాల ధనలక్ష్మి హరి, బొడ్డపాటి లక్ష్మణరావు, బొబ్బిలి ప్రసాద్, బోను రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లా ఎస్పీ కె.వి. మురళీకృష్ణ ఆత్మీయ వీడ్కోలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ సాధారణ బదిలీల్లో భాగంగా అనంతపూర్ జిల్లాకు బదిలీ అయిన సందర్భంగా విశాఖపట్నం, కైలాసగిరి ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ మైదానం నందు ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు సారథ్యంలో ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది ఎస్పీ కి గౌరవ వందనం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షించడంలో, నాటు సారా, గంజాయి అక్రమ రవాణాను అరికట్టడంలో మరియు ఎన్ఫోర్స్మెంట్ అమలు చేయడంలో, భద్రత, బందోబస్తు మరియు ఎన్నికల విధులలో ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది జిల్లా పోలీస్ శాఖకు వెన్నెముకగా నిలిచిందని అభినందించి, తాను విజయవంతంగా విధులు నిర్వహించేందుకు సహకరించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ యస్.అప్పలరాజు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి. సత్యనారాయణ, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, అప్పలనాయుడు, కుమారస్వామి, మన్మధరావు, సతీష్, నరసింహమూర్తి మరియు సంజీవరావు తదితర అధికారులు సిబ్బంది పాల్గొని జిల్లా ఎస్పీ గారిని ఘనంగా సన్మానించారు.



# పొట్టి శ్రీరాములు జీవిత చరిత్రపై వ్యాసరచన



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణకు చేసిన కృషి, ఆయన జీవిత చరిత్రపై మంగళవారం చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అనకాపల్లికి చెందిన స్వచ్ఛంద సేవకుడు మూర్తి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి స్వతంత్ర సమరంలోనూ ఆంధ్ర రాష్ట్ర అవతంణలోనూ చేసిన కృషిని వివరించి పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

ఓం నమో వేంకటేశాయ
శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు
కంచి పరమాచార్య శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామి వారు
బ్రహ్మర్షి శ్రీశ్రీశ్రీ 1011 బర్నాస్ దాదాజీ
మాస్టర్ సి.వి.వి. గారు
మాస్టర్ ఇ.కె.గారు
మాస్టర్ ఎమ్.ఆర్.ఎల్.రావు గారు
గురుపూర్ణిమ సందర్భముగా పరమ గురువుల దివ్యాశీస్సులతో
శ్రీ వేంకటేశ్వర వ్రతము మరియు శ్రీ వేంకటేశ్వర కళ్యాణము
సమన్వయ సరస్వతి, వాగ్దేవీ వరపుత్ర, వాచస్పతి
"బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ" గారి ఆశీస్సులతో
తేది: 21-7-2024
ఉ: 8 నుండి మ: 1 వరకు శ్రీ వేంకటేశ్వర వ్రత కల్పము
సా: 6 నుండి శ్రీ వేంకటేశ్వర కళ్యాణము
కార్యక్రమముల వివరములు
సాయంత్రం 5 గంటల నుండి స్వామి వారికి
దీపాలంకరణ సేవ
అన్నమాచార్య కృతులతో నృత్య కైంకర్యం
అన్నమయ్య పదనీరాజనం
కార్యక్రమ వేదిక:
భద్రం కమ్యూనిటీ హాల్, సెక్టార్-6,
ఎం.వి.పి.కోలని, విశాఖపట్టణం.
ఋషిపీఠం
సత్సంగం శాఖ, విశాఖపట్టణం
ఇట్లు
శ్రీమతి కందాళ అరుణ గాయత్రి
సెల్: 9160885953
ఆహ్వాన సంఘం
శ్రీ డి.శ్రీనివాస్
శ్రీ వి.వి.ఆదినారాయణ మూర్తి
శ్రీ బి. కామేశ్వర రావు & శ్రీమతి సుజాత
శ్రీ కొటారి ఆనంద్ & శ్రీమతి సునీత
శ్రీవారి భక్తులకు ఉదయము, సాయంత్రము స్వామివారి అన్నప్రసాద వితరణ జరుగును.
ఈ భగవత్ కార్యక్రమంలో పాల్గొని గురుకృపకు, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి విశేషానుగ్రహమునకు పాత్రులుకండి.

శ్రీ గురుభ్యోనమః
సద్గురువులు బ్ర॥శ్రీ॥ సుసరాపు దుర్గా ప్రసాదశర్మ గారి ఆశీస్సులతో
వందే గురు పదద్వందఅవాఙ్మానస గోచరం
రక్త శుక్ల ప్రభామిశ్ర మతర్క్యం త్రైపురం మహః
శ్లో॥ భజే శ్రీచక్ర రాజస్థాం॥ దక్షిణోత్తరయో సదా॥
శ్యామా వార్తాళీ సంసేవ్యాం॥ లలితాంబాం చతుర్భుజాం॥
శ్రీ రాజరాజేశ్వరీ దేవీ పీఠం
సొండి వీధి, చాపర గ్రామం, మెళియాపుట్టి మండలం, శ్రీకాకుళం జిల్లా - 532216
తేది 21-07-2024 ఆదివారం
శ్రీ గురు పౌర్ణమీ (వ్యాస పౌర్ణమీ)
ఆహ్వానము
మహాశయులారా!
మన భారతీయ సంప్రదాయ ప్రవర్తకులు, సర్వ పురాణేతిహాస వేద వాఙ్మయకర్తలు జ్ఞానదాతలు, బ్రహ్మవేత్తలు వేదవ్యాస, వాల్మీకి, దత్తాత్రేయ, శంకరాచార్య, కాళిదాసాది మన గురుదేవుల వరకు - ఉన్న గురువులను సంస్మరించుట మన కర్తవ్యము మరియు యీ దినం స్వగురువులకు, గురుతుల్యులగువారికి, తాంబూల ఫల వస్త్ర దక్షిణలతో సంతోషపెట్టి, వారు ఇచ్చిన జ్ఞానబోధను ఆశీస్సులను పొందగోరు చున్నాము.
కార్యక్రమం
స్వస్తిశ్రీ చాంద్రమాన క్రోధి నామసంవత్సర ఆషాఢ శుద్ధ పౌర్ణమీ ఆదివారం అనగా తేది 21-07-2024
ఉదయం గం॥8-00ల నుండి మధ్యాహ్నం గం॥12-00ల వరకు
శ్రీ గురు సంస్మరణం: శ్రీ గురుపాదుకా అర్చన, అభిషేకం, హారతి మరియు సమారాధన
సన్మానాలు-సత్కారాలు:
సన్మాన గ్రహీత:
శ్రీకాకుళం జిల్లా, పాత టెక్కలి గ్రామ వాస్తవ్యులు, నందిగాం గ్రామ పురోహితులు గా పేరుగాంచిన
వేదమూర్తులైన కీ॥శే॥ బ్ర॥శ్రీ॥ రేజేటి వేంకట నరసింహమూర్తి, అమ్మలమ్మ ల సుపుత్రుడుగా
చుట్టు ప్రక్కల పద్దెనిమిది గ్రామాలకు నిత్యము హితము కోరుతూ జ్యోతిష్యంలో ఎం.ఎ., పట్టభద్రుడై,
ఇటు ముహూర్తం, పౌరోహిత్యము నందు, చలనచిత్ర, బుల్లితెర (టీ.వీ.) నటనలోనూ, జాతీయ స్థాయిలో
అనేక నాటక పరిషత్తులలో ఎందరినో మెప్పించి అనేక అవార్డులను తన స్వంతం చేసుకున్న ఆదర్శ మూర్తి,
అజాతశత్రువు, బహుముఖ ప్రజ్ఞాశాలి
వేదమూర్తులైన బ్ర॥శ్రీ రేజేటి నీలకంఠ సత్యనారాయణ మూర్తి శర్మ (బోసుబాబు)
మరియు వారి సతీమణి శ్రీమతి నాగమణి దంపతులకు ఆత్మీయ సత్కారము....
శ్రీ రాజరాజేశ్వరీ దేవీ పీఠంలో
పరసుఖానందనాథదీక్షానామధేయులు
బ్రహ్మశ్రీ వనమాలి వేంకటరమణమూర్తి శర్మ మరియు సోదరులు
శిష్యబృందంచే జరుపుదురు. గాన భక్తులు - ఉపాసకులు - అభిమానులు అందరూ విచ్చేసి శ్రీదేవీ, గురుదేవులను దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి గురుదేవుల యొక్క ఆశీస్సులు పొందగోరుచున్నాము.
సెల్: 8897341776, 9492141776
9492719122
ఇట్లు
శ్రీ రాజరాజేశ్వరీ దేవీ పీఠం
శిష్యబృందం, సొండి వీధి, చాపర.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.